సూర్య 18 వ వసంతంలోకి...

visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక

www.suryaa.com

బుధవారం | 8 జనవరి 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 78

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం శుద్ధ నవమి మ.2.18 వరకు, అశ్విని సా.4.44, వర్జ్యం ఉ.1.01 నుంచి 2.31 వరకు తిరిగి రా. 1.41 నుంచి 3.11 వరకు రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.7.30 నుంచి 9.00 వరకు తిరిగి ఉ.11.36 నుంచి 12.24 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



5 లో

● అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ● 234 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్ ● 91 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

## ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు



6 లో

● షెడ్యూల్ ప్రకటించిన ఈసీ

దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ ఎన్నికల షెడ్యూల్ను కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ప్రకటించింది. 70 శాసనసభ స్థానాలున్న ఢిల్లీ కి ఒకే విడతలో ఫిబ్రవరి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపింది.

# చైనాలో మళ్లీ లాక్‌డౌన్

చైనాలో అసలేం జరుగుతుంది? మళ్లీ లాక్‌డౌన్ తప్పదా..? మరోసారి ప్రపంచం లాక్‌డౌన్ కానుందా..? చాలా మంది దీనిపై ఆందోళన చెందుతున్నారు. చైనాలో కొత్త వైరస్ వచ్చిందనే వార్తతో ప్రపంచదేశాలన్నీ అప్రమత్తమయ్యాయి. ఈ కొత్త వైరస్తో చైనాలో హెల్త్ ఎమర్జెన్సీ విధించారనీ ఇప్పటికే, జపాన్‌లో వేల కొద్దీ కేసులు నమోదవుతున్నాయనే వార్తలు వస్తున్నాయి.



6 లో

● కొత్త వైరస్‌లు చైనా నుండి పుట్టుకొస్తున్నాయా..? ● ఆసుపత్రులన్నీ కిక్కిరిసిపోతున్న ఫోటోలూ, వీడియోలు చక్కర్లు ● చైనాలో హెల్త్ ఎమర్జెన్సీ విధించారనీ ఘోషిస్తున్న సామాజిక మాధ్యమం ● వైరస్‌ను పర్యవేక్షించేందుకు చైనాలో కొత్త వ్యవస్థ ఏర్పాటు ● ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలన్న వైద్య నిపుణులు ● తెలంగాణ, మహారాష్ట్ర, ఢిల్లీ, పలు రాష్ట్రాలు అధికారిక ప్రకటన

## టిబెట్ పీఠభూమిలో భారీ భూకంపం



6 లో

● 95 మంది మృతి ● 7.1 తీవ్రతతో భారీ భూకంపం ● నేలమట్టమైన భవనాలు ● కొనసాగుతున్న సహాయక చర్యలు ● భారత్‌లోనూ ప్రకంపనలు

# ప్రజా సమస్యల్ని రికార్డు చేస్తాం

● ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తాం ● కార్యకర్తలకు ఉజ్వల భవిష్యత్ ఉంటుంది ● పని చేసిన వారికి గుర్తింపు ఉంటుంది ● టీడీపీ కార్యాలయంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



2 లో

జన నాయకుడు కార్యక్రమానికి ఒక ప్రత్యేకత ఉంది. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు రికార్డ్ చేస్తాం. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు తెదేపా కార్యాలయంలో జన నాయకుడు కార్యక్రమాన్ని ప్రారంభించి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

## గాంధీభవన్, బిజెపి కార్యాలయాలపై దాడులను ఉపేక్షించం

● రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌ను పటిష్టంగా అమలు చేస్తాం ● బిజెపి కేంద్ర నాయకత్వం దేశానికి క్షమాపణ చెప్పాలి ● దేశ సంస్కృతిని దిగజార్చే పరిస్థితి తెచ్చిన బిజెపి ● ఇటువంటి చర్యలకు ఏ పార్టీ కూడా పాలుపడకూడదు ● డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

గాంధీ భవన్, బిజెపి కార్యాలయాలపై జరిగిన దాడులపై ఉపేక్షించం అని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఎరుపాలెం పర్యటనలో భాగంగా వెంకటాపురం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ బిదోరి గౌరవ పార్లమెంటు సభ్యురాలు ప్రియాంక, పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మాట్లాడిన మాటలను భారతదేశంలో స్త్రీల పైన గౌరవం ఉన్న ప్రతి ఒక్కరు ఖండించాలి అని అన్నారు .



3 లో

## ప్రధాని ఎదుగుదలను కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతోంది

● మోడీ ఎదుగుదల ముందు నెహ్రూ స్థానం తగ్గుతుందని భావిస్తున్న కాంగ్రెస్ ● ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు స్థానం లేదు ● బిజెపి కార్యాలయంపై దాడిని ఖండించిన ● కేంద్రమత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి



3 లో

## త్వరలోనే విశాఖపట్టణం, తిరుపతిలలో పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు



2 లో

● సచివాలయంలో పర్యాటక శాఖ ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి ● పర్యాటక ప్రాంతాల్లో పనుల ప్రగతిపై వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి


## గ్రీన్ ఎనర్జీ రంగంలో యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

● రీన్ స్కిల్లింగ్‌పై స్వనీతి ఇనిషియేటివ్ తో ఒప్పందం ● మంత్రి లోకేష్ సమక్షంలో స్వనీతి, ఎపిఎస్‌ఎస్ డిసి ఎంఓయు

వివరాలు-2లో



## తప్పు ఎప్పటికైనా బయటపడుతుంది



3 లో

● తప్పు ఎవరి చేస్తే వారికి శిక్ష పడుతుంది ● ప్రాంతీయ పార్టీ అయినా టిఆర్ఎస్‌కు జాతీయ పార్టీ కంటే నిధులు ఎక్కువ ఎలా వచ్చాయి ● తప్పు చేయకపోతే కోర్టుకు ఎందుకు వెళ్తారు ● కేటీఆర్ ఏసీబీ కేసుపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## సుప్రీంకు కేటీఆర్



● ఫార్ములా ఈ-కారు రేసు వ్యవహారంలో ● భారత న్యాయవ్యవస్థపై విశ్వాసం ఉందన్న కేటీఆర్ ● కక్ష సాధింపు చర్య అని తెలిసినా ఏసీబీ ఎదుట హాజరయ్యానన్న కేటీఆర్

వివరాలు-3లో

# ఇకనైనా బీసీలు మేల్కొనాలి

● మన ఆలోచన శిక్షణ శిబిరంలో రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు ● ఉత్పత్తి కులాలైన బీసీలు దేశాన్ని నడుపుతున్నాయి ● రాజ్యాధికారంలో వాటా లేకపోవడం బాధాకరం ● రాజ్యాధికారాన్ని సాధించే దిశగా అడుగులు వేసేందుకే ఆలోచన చేస్తున్నాం ● కాన్షీరాంను ఆదర్శంగా తీసుకుని బీసీలు ఉద్యమం చేస్తే రాజ్యాధికారం సాధ్యం ● అగ్రకులాల చేతిలో దేశం ఆగమైతే... కేసీఆర్ చేతిలో తెలంగాణ ఆగమైంది ● బీసీలు అందరం కలిసి పోరాడితే రాజ్యాధికారం సాధ్యం

బీసీల రాజ్యాధికారం కోసం ఆలోచించే నేపథమే ఆలోచన ఉద్దేశమని మన ఆలోచన నేపథ్యమని బిజెపి సీనియర్ నాయకులు కటకం నర్సింగరావు అన్నారు. యాదగిరిగుట్ట కేంద్రంగా మన ఆలోచన ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ శిబిరం ప్రారంభించారు.



7 లో

## నేడు ప్రధాని విశాఖ పర్యటన



2 లో

● కట్టుదిట్టమైన ఏర్పాట్లు : సిఎస్ ● శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, రోడ్ షో ● బహిరంగ సభ

ఈనెల 8వ తేదీ బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడి విశాఖపట్నం రానుండగా అందుకు సంబంధించి కట్టుదుట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు.

## కొత్త టెక్నాలజీని వాడుకుంటాం



3 లో

● ఆర్టీసీని అభివృద్ధిలో ముందు ఉంచుదాం ● రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

మంగళవారం న్యూఢిల్లీలోని భారత మండపంలో కేంద్ర ఉపరితల రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ అధ్యక్షతన జరిగిన 42 వ రవాణా అభివృద్ధి మండలి సమావేశంలో తెలంగాణ రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.



# తప్పు చేయనప్పుడు కేటీఆర్ కోర్టుకెందుకు?

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కేసీఆర్ హయాంలో చేసిన అప్పులకు నెలకు రూ.6500 కోట్లు వడ్డీ కట్టాల్సి వస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. కేసీఆర్ ప్రజలకు మోసం చేశారని మండిపడ్డారు. కేటీఆర్ మాట్లాడితే ఆధారాలు ఉండాలన్నారు. రాజకీయ లబ్ధి కోసం అవాస్తవాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.
మాజీ మంత్రి కేటీఆర్ ఫార్ములా రేసు కేసుపై మంత్రి జూపల్లి కృష్ణారావు షాకింగ్ కామెంట్స్ చేశారు. కేటీఆర్ క్వాష్ పిటిషన్ను హైకోర్టు కొట్టివేసిందన్నారు. తప్పు చేయనప్పుడు కోర్టుకు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. ఫార్ములా రేసు కేసును కేటీఆర్ ఫేస్ చేయాలన్నారు. ఏసీబీ విచారణకు కేటీఆర్ సహకరించాలి, హాజరు కావాలని చెప్పారు.
కేటీఆర్ క్వాష్ పిటిషన్ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసిందని చెప్పారు. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అయిందని విమర్శించారు. ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం అనేది కలగానే మిగిలిపోతుందని ఆక్షేపించారు.బాన్సువాడలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఇవాళ(మంగళవారం) పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలవుతున్నాయని తెలిపారు. రూ.21 వేల కోట్లు రైతు భరోసా కింద తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని అన్నారు. కేసీఆర్ హయాంలో చేసిన అప్పులకు నెలకు రూ.6500 కోట్లు వడ్డీ కట్టాల్సి వస్తుందని చెప్పారు. కేసీఆర్ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కేటీఆర్ తమ ప్రభుత్వం గురించి మాట్లాడితే ఆధారాలు ఉండాలన్నారు. రాజకీయ లబ్ధి కోసం కేటీఆర్ అవాస్తవాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలకు నమ్మకం కలిగిందని అన్నారు. పెరిగిన ఆదాయం పేదవాళ్లకు పంచిపెట్టాలనే ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ శ్రీరామ రక్ష అని మంత్రి జూపల్లి కృష్ణారావు ఉద్ఘాటించారు.

## గాంధీభవన్, బిజెపి కార్యాలయాలపై
# దాడులను ఉపేక్షించం

- రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ను పటిష్టంగా అమలు చేస్తాం
- బిజెపి కేంద్ర నాయకత్వం దేశానికి క్షమాపణ చెప్పాలి
- దేశ సంస్కృతిని దిగజార్చే పరిస్థితి తెచ్చిన బిజెపి
- ఇటువంటి చర్యలకు ఏ పార్టీ మద్దతు ఇవ్వకూడదు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:- హైదరాబాదులో గాంధీ భవన్, బిజెపి కార్యాలయాలపై జరిగిన దాడులపై ఉపేక్షించం అని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అన్నారు . మంగళవారం ఎరుపాలెం పర్యటనలో భాగంగా వెంకటాపురం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హైందవ సంస్కృతి, భారతీయ సంస్కృతి గురించి బాగా గొప్పలు మాట్లాడే బిజెపి నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు, ఢిల్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న రమేష్ బిదోరి గౌరవ పార్లమెంటు సభ్యురాలు ప్రియాంక గాంధీ , పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మాట్లాడిన మాటలను భారతదేశంలో స్త్రీల పైన గౌరవం ఉన్న ప్రతి ఒక్కరు ఖండించాలి అని అన్నారు .బిజెపి కార్యాలయం, గాంధీభవన్ పై జరిగిన దాడులను ఉపేక్షించం.రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ను పటిష్టంగా అమలు చేస్తాం అని,ఎవరు ఎవరిపై దాడులు చేసినా చట్టం తన పని తాను చేసుకుపోతుంది అని అన్నారు. అసెంబ్లీలో కూడా ఇదే విషయాన్ని చెప్పాం అని,బిజెపి కార్యాలయంపై యువజన కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని ఉప ముఖ్యమంత్రిగా నేను,పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఖండించామని అన్నారు. బిజెపి కార్యాలయంపై యువజన కాంగ్రెస్ నాయకులు కొంతమంది దాడి చేసిన విషయం పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా తెలియదు అని అన్నారు . వారితో నేను ఇప్పుడే ఫోన్ లో మాట్లాడాను అని అన్నారు.
కొంతమంది బిజెపి నాయకులు దాడి గురించి వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారు అని, ముందుగా మీ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పండి. సంస్కృతి, సంస్కారం నేర్పండి , ప్రియాంక గాంధీ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలపై బిజెపి కేంద్ర నాయకత్వం దేశానికి క్షమాపణ చెప్పాలి అని అన్నారు .దేశ సంస్కృతిని దిగజార్చే పరిస్థితి తెచ్చినందుకు బిజెపి నాయకులు సిగ్గుపడాలి దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరా, రాజీవ్ గాంధీ కుటుంబ సభ్యురాలు ప్రియాంక గాంధీ పై బిజెపి నాయకుడు... చేసిన అనుచిత వ్యాఖ్యలను దేశం పైన ప్రేమ, అభిమానం, స్త్రీల పైన గౌరవం ఉన్నవారు జీర్ణించుకోలేకపోతున్నారు అని అన్నారు .ప్రియాంక గాంధీ పట్ల బీజేపీ నాయకుడు చేసిన అనుచిత వ్యాఖ్యలను రెండు రోజులుగా కేంద్ర నాయకత్వం ఖండించకపోవడం విచారకరం అని అన్నారు. ప్రియాంక గాంధీ పై బిజెపి నాయకుడు చేసిన వ్యాఖ్యలను జీర్ణించుకోలేక తాత్కాలిక ఆవేశంతో కొంతమంది యువజన కాంగ్రెస్ నాయకులు బిజెపి కార్యాలయం పైన దాడి చేయడాన్ని నేను ఖండించానని అన్నారు.ఈ ఘటనను పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కూడా ఖండించారని అన్నారు. రాజకీయ పార్టీల కార్యాలయం పై దాడులు చేయడం గాంధీ సిద్ధాంతాన్ని అనుసరిస్తున్న కాంగ్రెస్ పార్టీ సంస్కృతి కాదు అని,అహింసా,గాంధేయ మార్గంలో ఎదుటివారి తప్పులను ఎత్తిచూపుతో ప్రజాస్వామ్యంగా ప్రజాక్షేత్రంలో దోషిగా నిలబెట్టడమే తప్ప భౌతిక దాడులను కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఎప్పుడు ప్రోత్సహించదు అన్నారు.భారత రాజ్యాంగం కల్పించిన భావ స్వేచ్ఛ హక్కును వినియోగించుకొని తమ భావాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని అన్నారు . రాజకీయ పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడాన్ని ఖండిస్తున్నాం. ఇటువంటి చర్యలకు ఏ పార్టీ కూడా పాల్పడ కూడదని అన్నారు. పార్లమెంట్ సభ్యురాలు కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీపై మాజీ ఎంపీ, బిజెపి నాయకులు రమేష్ బిదోరి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించకుండా బిజెపి నాయకత్వం కండ్లు మూసుకొని నిద్ర పోతుందా? రెండు రోజులు అవుతున్న ఎందుకు ఖండించలేదు?
బిజెపి కేంద్ర నాయకత్వం ఇప్పటికే స్పందించి రమేష్ బిదోరిని సస్పెండ్ చేసి ఉండాల్సింది. కనీసం స్పందించ లేదు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని ప్రోత్సహించేలా బిజెపి కేంద్ర నాయకత్వం గాలికి వదిలేయడం తగదు అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వళ్ళ. దుర్గాప్రసాద్,ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి ,సుధాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఎదుగుదలను
# కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతోంది

- మోడీ ఎదుగుదల ముందు నెహ్రూ స్థానం తగ్గుతుందని భావిస్తున్న కాంగ్రెస్
- ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు స్థానం లేదు
- బిజెపి కార్యాలయంపై దాడిని ఖండించిన కేంద్రమత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ వారి దాడిని ఖండిస్తూ కేంద్రమంత్రి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం పైన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలు, రౌడీల్లాగా వ్యవహరిస్తూ.. రాళ్లతో, కర్రలతో చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇది పిరికిపిందల చర్య. ఇలాంటి దుర్మార్గమైన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ పార్టీ తన తీరును మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు రాష్ట్ర బీజేపీ ఆఫీస్ గేటు వద్ద దాడికి పాల్పడటం దుర్మార్గం. బీజేపీ కార్యాలయం ముందు వరకు చేరుకుని రాళ్లు, కర్రలతో కాంగ్రెస్ గూండాలు పోలీసుల సమక్షంలో, పోలీసులతో కలిసి వచ్చి ఆఫీస్ పైన, బీజేపీ కార్యకర్తలపైన దాడులు చేస్తుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారు. ప్రజాస్వామ్యంలో హింసా రాజకీయాలకు, భౌతిక దాడులకు తావు లేదు. ఇలాంటి రాజకీయాలకు మేం పూర్తి వ్యతిరేకం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇలాంటి కక్షపూరిత, ద్వేషపూరిత రాజకీయాలు రాష్ట్రంలో పెరిగిపోయాయి. గతంలో సొంతపార్టీకి చెందిన ముఖ్యమంత్రులను గద్దెదించేందుకు మతకల్లోలాలు సృష్టించిన దుర్మార్గమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీ సొంతం. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అసమర్థ పాలనతో ప్రజల్లో ఆదరణ కోల్పోతున్న తరుణంలో.. అసహనంతో ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. దాడులను ఆపకపోతే.. ఆ తర్వాత తలెత్తే పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీని హెచ్చరిస్తున్నాను. పోలీసుల సమక్షంలో బీజేపీ కార్యాలయంపై దాడిచేసి.. మా కార్యకర్తలను గాయపరిచే విషయం ముఖ్యమంత్రికి తెలియకుండా జరగదు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
సరూర్ నగర్ సర్కిల్ - 5,
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.21/EE5/SRNR/GHMC/2024-25, తేది: 07-01-2025
పని పేరు: 1 పనికి "నైలాన్ కార్పెట్ వేయడం". **అంచనా వ్యయం: 2.60 లక్షలు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 09-01-2025 మ॥ 3.01 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ కె. శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్ నగర్ సర్కిల్ - 5 GHMC, సెల్: 9989930602. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.eprocurement.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్ నగర్ సర్కిల్ - 5, GHMC
DIPR.RO.No.8783-PP/CL/Advt/1/2024-25 , Dt: 07-01-2025

# తప్పు ఎప్పటికైనా బయటపడుతుంది

- ప్రాంతీయ పార్టీ అయినా టీఆర్ఎస్ కు జాతీయ పార్టీ కంటే నిధులు ఎక్కువ ఎలా వచ్చాయి
- తప్పు చేయకపోతే కోర్టుకు ఎందుకు వెళ్తారు
- కేటీఆర్ ఏసీబీ కేసుపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని తప్పు ఒప్పులు తేల్చేది కోర్టులు అని రాష్ట్ర రెవెన్యూ పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మీడియాతో చిట్ చాట్ చేసిన సందర్భంగా ఆయన పలు విషయాలను మాట్లాడారు. తప్పు చేసిన వారు ఎప్పటికీ తప్పించుకోలేరని, కోర్టులు, వ్యవస్థల ముందు బలప్రదర్శన చేయడం కరెక్ట్ కాదు. మాకు బిఆర్ఎస్ నాయకులు టార్గెట్ కాదు...మేము ఎవరినీ టార్గెట్ చేయడం లేదు. కేటీఆర్ తప్పు చేయకపోతే కోర్టుకు ఎందుకు వెళ్లారు?కోర్టు తీర్పు తరువాత కేటీఆర్ ట్వీట్ పై పొంగులేటి శ్రీనివాసరెడ్డి సెటైరికల్ కామెంట్స్ చేశారు. కేటీఆర్ మారలేదు..ఆయన రైటర్ మారినట్లుంది..కొత్త సంవత్సరంలో కేటీఆర్ లో స్పిరిట్ పెరిగింది. కాంగ్రెస్ పార్టీకి బాండ్స్ ఎందుకు ఇచ్చారో అప్పుడు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి చెప్పాలని డిమాండ్ చేశారు. బాండ్స్ మాత్రమే కాదు ఇంకా బయట పడాల్సినవి చాలా ఉన్నాయి.విదేశీ కంపెనీకి వెళ్లిన డబ్బులు ఎవరి ఖాతాకు వెళ్ళాయో తేలాలి. ప్రాంతీయ పార్టీల్లో రిచేస్ట్ పార్టీ భారత రాష్ట్ర సమితికి అంత డబ్బు ఎలా వచ్చిందన్నారు. కేసీఆర్ ఏ కేసులో ఉన్నా ...హరీష్ అక్కడ ఉంటారు. రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి.. కావాలని కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేసే ఆలోచన లేదు. ఏది బయట పడినా అందులో ఆ కుటుంబం పాత్ర ఉంటుందన్నారు. ఇప్పటి వరకు వేసిన కేసులు, విచారణ కమిషన్ లు బిఆర్ఎస్ వాళ్లు అడిగితేనే వేశాం, కాళేశ్వరం, విద్యుత్, ఈ ఫార్ములా పై విచారణ వారే అడిగారు. కక్షపూరితంగా, ఉద్దేశపూరితంగా చేసింది ఏమీలేదు. సిస్టంలో వాళ్ళు తప్పులు చేశారు కాబట్టే అన్ని బయటపడుతున్నాయి. జైలుకు వెళ్తేనే సిఎం అవుతాను అనుకుంటే కేటీఆర్ కంటే ముందు కవిత ఉన్నారు. ఇవేవీ లాభనష్టాల కోసం జరుగుతున్నవి కాదన్నారు. అరవింద్ కుమార్ నిజాలు చెప్తే అన్ని బయటకు వస్తాయని, జాతీయ పార్టీలకు లేని నిధులు ప్రాంతీయ పార్టీకి ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు దేశం గురించి తప్ప తెలంగాణ గురించి మాట్లాడలేదు. సంక్రాంతి పండుగ తరువాత రికార్డుల ఫోరెన్సిక్ ఆడిట్ కోసం ప్రైవేట్ సంస్థలకు ఇవ్వబోతున్నం అని అన్నారు. భూదాన్, దేవాదాయ, అసైండ్ భూముల్లో జరిగిన కుంభకోణాలు అన్నీ ఫోరెన్సిక్ ఆడిట్ లో బయట పడతాయన్నారు.
సిరిసిల్లలో 2వేల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయిందన్నారు. రంగారెడ్డి, మెదక్, మేడ్చల్ జిల్లాల్లో జరిగిన భూ బాగోతం ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత బయట పడుతుందన్నారు.భు భారతి బిల్లు గవర్నర్ వద్ద ఉందని,గవర్నర్ నుంచి అనుమతి రాగానే గెజిట్ విడుదల అవుతుందని మంత్రి పొంగులేటి తెలిపారు. రూల్స్ ఫ్రేమ్ చేయడానికి రెండు నెలల టైం పడుతుందన్నారు. సియోల్ బాంబులు పేలడం మొదలు అవుతున్నాయని, విద్యుత్ కమిషన్ రిపోర్ట్ వచ్చింది...ప్రభుత్వం లీగల్ ఒపినియన్ తీసుకుంటుందన్నారు. కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణ కొనసాగుతోందని మంత్రి స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు ఇంకా అవ్వలేదు...కొనసాగుతుంది.నేను మంత్రి అయ్యాక మా జిల్లా మాజీ మంత్రి నేను ఎదురుపడలేదని, అసలు ఉన్నాడా? లేడా అన్నట్లు నడుస్తోందన్నారు.

# కొత్త టెక్నాలజీని వాడుకుందాం

- ఆర్టీసీని అభివృద్ధిలో ముందుంచుతాము
- రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి:మంగళవారం న్యూఢిల్లీలోని భారత మండపంలో కేంద్ర ఉపరితల రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ అధ్యక్షతన జరిగిన 42 వ రవాణా అభివృద్ధి మండలి సమావేశంలో తెలంగాణ రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. సమావేశంలో డ్రైవింగ్ శిక్షణా కేంద్రాల విధానాన్ని ప్రకటించిన మంత్రి పొన్నం ప్రభాకర్. కొత్త మోటార్ వెహికల్ చట్టం సవరణలు వంటి రహదారి భద్రత సమస్యలు , వాహన్ సారథి , ఫేస్ లేస్ లావాదేవీలు తదితర అంశాలపై చర్చ. ఢిల్లీలో ఆటోమాటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ సెంటర్లను పరిశీలించిన రవాణా శాఖ మంత్రుల బృందం.
జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు భాగంగా ఢిల్లీలో కేంద్ర ఉపరితల రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ అధ్యక్షతన రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. సమావేశంలో తెలంగాణ రవాణా శాఖ అమలు చేస్తున్న పాలసీ లు తదితర వాటిపై మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. వాహనం అండ్ సారథి ప్రభుత్వం గత సంవత్సరం సెప్టెంబర్ 30 న జీవో తీసుకొచ్చిసారథి వాహన్ సాఫ్ట్వేర్లను అమలు చేయడానికి ప్రభుత్వం అనుమతిని ఇచ్చింది. సారథి డేటా పోర్టింగ్తో పాటు డ్రైవర్ లొకేషన్లో సారథిని ప్రారంభించిన తర్వాత వాహనం యొక్క డేటా పోర్టింగ్ను ప్రారంభించాలని ఎన్ఐసీ ను అభ్యర్థించింది.సికింద్రాబాద్ రవాణా శాఖ కార్యాలయంల పరీక్షించిన తర్వాత సారథి అప్లికేషన్ మే 2025 మొదటి వారంలో వాహన్ సారథి రాష్ట్రంలో అందుబాటులోకి వస్తుంది. తెలంగాణ ప్రభుత్వం గత సెప్టెంబర్ 30 బ స్క్రాపింగ్ పాలసీ తీసుకొచ్చింది.వెహికల్స్ స్క్రాపింగ్ ఫెసిలిటీస్ ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు అమలు చేయడం ద్వారా వాహనాల జీవిత కాలాన్ని దశలవారీగా తొలగించడం, రహదారి భద్రతను పెంపొందించడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని ప్రోత్సహించడం. 2 ఆర్ వి ఎస్ ఎఫ్ కేంద్రాలు ఆమోదించబడ్డాయి. ఇతర దరఖాస్తులు పరిగణించబడుతున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా 37 (ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్స్)సౌకర్యాల కోసం 296 కోట్లు ఖర్చు చేయనున్నారు. కొత్త ఎలక్ట్రిక్ వాహనాల విధానందేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ తీసుకొచ్చింది. హైదరాబాద్ (జీహెచ్ఎంసీ) నగర పరిధిలో ఏటా సగటున 5 లక్షల వాహనాలు చేరుతున్నాయి. వాహనాల నుంచి వెలువడే వాయు, శబ్ద కాలుష్యం తగ్గించేందుకు, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం వివిధ రకాల ఎలక్ట్రిక్ వాహనాలకు 100% రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో రెండు సంవత్సరాల వ్యవధిలో 2026 డిసెంబర్ 31 వరకు రాయితీ లు వర్తించున్నాయి. చిన్న వయస్సులోనే పిల్లలకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు విద్యాశాఖ సమన్వయంతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులను ఏర్పాటు చేయాలని డిపార్ట్మెంట్ నిర్ణయించింది.

# ఫార్ములా ఈ-కారు రేసు వ్యవహారంలో సుప్రీంకోర్టుకు కేటీఆర్



హైదరాబాద్: ఫార్ములా ఈ-కారు రేసు వ్యవహారంలో మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ను మంగళవారం తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది.
దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆయన సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. కేటీఆర్ తరఫున న్యాయవాది మోహిత్రావు ఈమేరకు సుప్రీంకోర్టు రిజిస్ట్రీలో పిటిషన్ వేశారు.
మరో వైపు తెలంగాణ హైకోర్టు కేటీఆర్ క్వాష్ పిటిషన్ కొట్టివేసిన వెంటనే తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది.
ఈమేరకు సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనను కూడా వినాలని ముందస్తుగానే పిటిషన్ వేసింది.

DBS

## వేలం ప్రకటన

మా బ్యాంక్ యొక్క దిగువ పేర్కొన్న జ్యువెల్ లోన్ కస్టమర్‌లు మా రిమైండర్‌లు మరియు రిజిస్టర్డ్ అడ్రస్ కారణంగా రసీదుతో కూడిన రిజిస్టర్ చేసిన పోస్ట్‌ను ఇప్పటికే వారికి పంపిన తర్వాత కూడా వారి రుణ ఖాతాలను సెటిల్ చేయడంలో విఫలమయ్యారని సమాచారం.
పూర్తి రుణ మొత్తాన్ని **20.01.2025**న లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలు **20.01.2024**న **ఉదయం 11.00 గంటలకు** లేదా బ్యాంకుకు అనుకూలమైన మరేదైనా తేదీకి వేలం ద్వారా విక్రయించబడతాయి.తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ ప్రాంగణంలో లేదా ఈ-వేలం ప్లాట్‌ఫారమ్‌లో బహిరంగ వేలం విక్రయం ద్వారా బ్యాంక్ యొక్క పూర్తి సంతృప్తి కోసం. https://egold.auctiontiger.net

| Ref. No. | Customer Name | Branch Name | Gross weight | Net weight |
|---|---|---|---|---|
| 13632028 | కట్టిక సుభాషిని | A.S. రావ్ నగర్ , | 197.70 | 186.00 |
| 13632035 | కట్టిక సుభాషిని | A.S. రావ్ నగర్ , | 198.50 | 177.00 |
| 13632158 | మెతుకు అభినయ్ రెడ్డి | A.S. రావ్ నగర్ , | 201.90 | 179.10 |
| 13634442 | నెమల మౌనిక సాయి | A.S. రావ్ నగర్ , | 35.10 | 34.50 |
| 37435135 | గంటా రాజశేఖర్ రెడ్డి | కొత్తపేట, | 151.90 | 130.30 |
| 37435142 | గంటా రాజశేఖర్ రెడ్డి | కొత్తపేట | 179.10 | 151.00 |
| 37435050 | లక్ష్మీ గాయత్రి కాటం | కొత్తపేట, | 114.60 | 90.00 |
| 37435067 | లక్ష్మీ గాయత్రి కాటం | కొత్తపేట, | 132.70 | 120.60 |
| 37435074 | లక్ష్మీ గాయత్రి కాటం | కొత్తపేట | 166.00 | 150.70 |
| 37435043 | మడసు వీరన్న | కొత్తపేట | 117.10 | 102.00 |
| 47731848 | ఫయాజ్ మొహియుద్దీన్ | మెహదీపట్నం | 42.90 | 42.90 |
| 47734930 | కర్రొల్ల వెంకటేష్ | మెహదీపట్నం | 177.90 | 147.80 |
| 47731927 | మదమోని రాజు | మెహదీపట్నం | 15.10 | 14.00 |
| 47731972 | మాధవ్ రావు బి | మెహదీపట్నం | 176.40 | 169.40 |
| 47734794 | మొహమ్మద్ అక్బర్ అహ్మద్ అన్సారి | మెహదీపట్నం | 126.90 | 126.90 |
| 47732078 | ముదావత్ రాకేష్ | మెహదీపట్నం | 45.70 | 45.30 |
| 47732014 | నరసింహా రెడ్డి దాచని | మెహదీపట్నం | 87.50 | 74.20 |
| 47731440 | తెన్నేటి డుబారాజు | మెహదీపట్నం | 53.30 | 50.00 |
| 97135814 | వెన్నెల పంబల | న్యూ గడ్డిఅన్నారం | 10.00 | 9.00 |
| 81532349 | బోగ సంధ్యా రాణి | వెస్ట్ మారేడ్‌పల్లి | 20.30 | 20.00 |
| 34438927 | ఆవుల రాజు | జడ్చర్ల | 43.50 | 42.50 |
| 34439999 | బి. వెంకట స్వామి | జడ్చర్ల | 50.80 | 49.40 |
| 34439829 | బి. వెంకటేష్ | జడ్చర్ల | 18.00 | 18.00 |
| 34439555 | బండారి అంజయ్య | జడ్చర్ల | 15.00 | 15.00 |
| 34439479 | బొండల్ల శివుడు | జడ్చర్ల | 35.20 | 35.20 |
| 34439770 | చిలువేరి రమేష్ | జడ్చర్ల | 139.00 | 131.40 |
| 34439014 | చిలుకా వసంత్ రెడ్డి | జడ్చర్ల | 39.90 | 39.10 |
| 34430147 | గౌరీ శంకర్ జూలూరు | జడ్చర్ల | 35.50 | 35.50 |
| 34430059 | జుర్రు శంకర్ | జడ్చర్ల | 40.00 | 40.00 |
| 34430068 | కె. చంద్రకాంత్ రెడ్డి | జడ్చర్ల | 12.90 | 12.90 |
| 34439847 | కతెర సత్య నారాయణ | జడ్చర్ల | 119.20 | 111.30 |
| 34439175 | ముదావత్ పవన్ కుమార్ | జడ్చర్ల | 30.20 | 30.20 |
| 34439661 | ముదావత్ శాంతి | జడ్చర్ల | 19.70 | 19.70 |
| 34439908 | ముద్దం ఆంజనేయులు | జడ్చర్ల | 15.00 | 15.00 |
| 34439041 | మురళీధర్ రెడ్డి శేరి | జడ్చర్ల | 123.40 | 117.40 |
| 34439591 | నరసింహ సి | జడ్చర్ల | 50.60 | 50.00 |
| 34439546 | రమ్య కూన | జడ్చర్ల | 107.20 | 103.10 |
| 34430047 | సిద్దపురం రమేష్ | జడ్చర్ల | 104.40 | 98.90 |
| 34438918 | వి వనజ | జడ్చర్ల | 103.10 | 102.80 |
| 96232489 | భీమరాజు పంతులు | మహబూబ్‌నగర్ | 30.40 | 29.50 |
| 96232416 | జి చెంచయ్య | మహబూబ్‌నగర్ | 57.30 | 55.20 |
| 96232665 | గోపాల్ యాదవ్ జుర్రు | మహబూబ్‌నగర్ | 40.80 | 38.30 |
| 96231310 | గురువయ్య | మహబూబ్‌నగర్ | 9.90 | 9.90 |
| 96231091 | హబీబ నజనీన్ | మహబూబ్‌నగర్ | 438.60 | 403.00 |
| 96237310 | హర్ష వర్ధన్ రెడ్డి పటేల్ | మహబూబ్‌నగర్ | 117.80 | 96.80 |
| 96230700 | హష్మత్ అలీ | మహబూబ్‌నగర్ | 132.50 | 126.80 |
| 96232434 | హష్మత్ అలీ | మహబూబ్‌నగర్ | 104.50 | 92.90 |
| 96236612 | జమ్ముల శేఖర్ | మహబూబ్‌నగర్ | 20.00 | 20.00 |
| 96236870 | కె హర్ష వర్ధన్ | మహబూబ్‌నగర్ | 24.80 | 19.80 |
| 96236199 | కె కృష్ణవేణి | మహబూబ్‌నగర్ | 48.60 | 44.60 |
| 96232470 | కొరవటి కల్‌పేష్ | మహబూబ్‌నగర్ | 10.20 | 10.20 |
| 96231824 | కృష్ణ కొట్టెంకి | మహబూబ్‌నగర్ | 24.80 | 24.70 |
| 96231842 | యం. ఉదయ్ కుమార్ | మహబూబ్‌నగర్ | 24.00 | 24.00 |
| 96232373 | మాధవి లత గడిల్ల | మహబూబ్‌నగర్ | 43.20 | 42.20 |
| 96230658 | మొహమ్మద్ అబ్దుల్ మంజీద్ | మహబూబ్‌నగర్ | 244.20 | 241.20 |
| 96237046 | మ్యాదరి వెంకట్రాములు | మహబూబ్‌నగర్ | 49.70 | 47.20 |
| 96237082 | రాజేంద్ర రెడ్డి కిష్టయ్య గారి | మహబూబ్‌నగర్ | 53.10 | 52.60 |
| 96232133 | రామకృష్ణా రెడ్డి పోలీస్ | మహబూబ్‌నగర్ | 164.50 | 147.50 |
| 96231903 | సబియ సుల్తానా | మహబూబ్‌నగర్ | 409.80 | 399.30 |
| 96236791 | సుకేందర్ రెడ్డి కందూర్ | మహబూబ్‌నగర్ | 58.50 | 51.50 |
| 96231727 | విక్రం సింహా మందల | మహబూబ్‌నగర్ | 62.00 | 56.00 |
| 96237019 | యాదగిరి గౌడ్ జి | మహబూబ్‌నగర్ | 83.30 | 83.30 |
| 96232717 | యంజల శ్రీనివాస్ రెడ్డి | మహబూబ్‌నగర్ | 276.50 | 268.40 |
| 13937177 | అనూష మలెంపాటి | అల్వాల్, సికింద్రాబాద్ | 124.70 | 120.50 |
| 13936675 | మంచా ఉపేంద్ర | అల్వాల్, సికింద్రాబాద్ | 11.10 | 11.00 |
| 13937252 | మదస్తు ధర్మదత్తు | అల్వాల్, సికింద్రాబాద్ | 126.40 | 105.00 |
| 14935456 | సింగిరెడ్డి జంగారెడ్డి | బోడుప్పల్ | 28.60 | 24.30 |
| 29936064 | కాలేశ్వరం రామకృష్ణ | హబ్సిగూడ | 20.70 | 20.70 |
| 29936019 | కొర్వర్ సాయికుమార్ | హబ్సిగూడ | 39.90 | 38.50 |
| 29933551 | ప్రవీణ్ వెంకట మదీన | హబ్సిగూడ | 133.00 | 125.00 |
| 62036385 | మైలవరపు రాధిక | వనస్థలి పురం | 47.70 | 42.00 |
| 62033490 | శేఖర్ రెడ్డి మొడుగు | వనస్థలి పురం | 30.90 | 27.80 |
| 46637764 | ఇక్కుర్తి లోకేష్ బాబు | మాధాపూర్ | 64.90 | 63.80 |
| 61239248 | బేగరి శేఖర్ | రామచంద్రా పురం | 30.30 | 29.80 |
| 61239026 | పంపరి దేవయ్య | రామచంద్రా పురం | 64.60 | 55.50 |
| 61239017 | రాచమల్ల సత్యవతి | రామచంద్రా పురం | 152.90 | 134.90 |
| 61239080 | శ్రీలత సురోజు | రామచంద్రా పురం | 45.30 | 41.30 |
| 96437245 | అల్లయ్య ఎర్రా | మలిపురం | 20.00 | 17.00 |
| 68039423 | బైరెడ్డి భార్గవ్ రెడ్డి | సూర్యాపేట్ | 49.20 | 43.20 |
| 49839132 | అంగోత్ గోవింద్ | నవంధ్గి | 29.39 | 27.79 |
| 49838595 | బషీర్ ఖాన్ | నవంధ్గి | 13.40 | 13.10 |
| 49838984 | భారతి రాథోడ్ | నవంధ్గి | 116.45 | 114.95 |
| 49832412 | గొల్లా గోపాల్ | నవంధ్గి | 24.50 | 22.70 |
| 49839123 | జైపాల్ రెడ్డి | నవంధ్గి | 49.20 | 41.10 |
| 49838461 | జయశ్రీ కావలి | నవంధ్గి | 24.60 | 23.10 |
| 49838443 | జయశ్రీ కావలి | నవంధ్గి | 15.45 | 13.95 |
| 49831918 | లచ్చి బాయ్ | నవంధ్గి | 24.60 | 24.60 |
| 49838708 | సంగీతా బాయ్ | నవంధ్గి | 16.25 | 16.25 |
| 49838629 | శేఖర్ గౌడ్ కె | నవంధ్గి | 95.00 | 89.40 |

తేది : 03.01.2025
స్థలం : చెన్నై
అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్
* DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద అనుబంధ సంస్థ

సూర్య
హైదరాబాద్
బుధవారం
8 జనవరి 2025



# సంపాదకీయం

suryaeditpage@gmail.com

*గత ఐదేళ్లుగా కరోనా మహమ్మారి మిగిల్చిన గాయాలను ప్రపంచ మానవాళి మరువక ముందే చైనాలో మరో వైరస్ విస్తరిస్తూ అంటువ్యాధిగా పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, బలహీన రోగనిరోధకశక్తిగల వర్గాలపై తన ప్రభావాన్ని చూపుతూ మరో ప్రజారోగ్య విపత్తుగా మారవచ్చని వార్తలు గుప్పుమంటున్న వేళ ఆ వైరస్ ప్రభావాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను తెలుసుకోవడం మనకు తప్పనిసరి అవుతున్నది. వైరస్ల పుట్టిల్లుగా మారిన చైనాలో కరోనా బయటపడి ప్రపంచ మానవాళిని కుదిపేస్తూ, లక్షల ప్రాణాలను పొట్టన పెట్టుకుంటూ, కోట్ల మందిని ఆసుపత్రుల పాలు చేసింది. అదే తరహా లో నేడు మరో వైరస్ "హుమన్ మెటా న్యూమో వైరస్, హెచ్ఎంపివి"ను చైనా ప్రపంచానికి బహుమతిగా ఇవ్వనుందన్న వార్తలు ప్రపంచ మానవాళిని భయం పెడుతున్న వేళ నేడు భారత్లో కూడా కొన్ని రేసులు బయట పడడం కొంత కలవర పెడుతున్నది. భారత కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వర్గాలు హెచ్ఎంపివి వైరస్ వ్యాప్తి, ప్రభావాలను నిశితంగా పరిశీలిస్తూ దేశ ప్రజల్లో ధైర్యాన్ని నింపే ప్రయత్నాలు చేస్తున్న వేళ దాని వ్యాప్తి, వ్యాధి లక్షణాలు, నివారణ పద్ధతులు తెలుసుకోవలసిన అగత్యం ఏర్పడింది.*

*హెచ్ఎంపివి అంటువ్యాధి ప్రభావంతో 14 ఏండ్ల లోపు, ముఖ్యంగా 5 ఏండ్ల లోపు పిల్లల్లో తీవ్రమైన శ్వాస సంబంధ సమస్యలు ఉత్పన్నం అవుతున్నట్లు గమనించారు. ఈ వైరస్ సోకిన వ్యక్తుల్లో దగ్గు, జ్వరం, నాసల్*

## హెచ్ఎంపివి విపత్తుకు నివారణ జాగ్రత్తలే ఉత్తమ ఔషధం !

*కంజెషన్(ముక్కు దిబ్బడా), శ్వాస తేలికగా ఆడకపోవడం, గొంతు నొప్పి, ఇతర శ్వాస ఇబ్బందు లు, బ్రాంకైటిస్, న్యుమోనియా లాంటి అనారోగ్య లక్షణాలు బయట పడుతు న్నట్లు గమనించారు. తొలి సారి రెండు దశాబ్దాల క్రితం 2001లో నెథర్ల్యాండ్స్లో కనుగొన్న ఈ వైరస్ కేసులు 2011-12లో అమెరికా, కెనడా, యూరోప్ దేశాల్లో కూడా నమోదు అయినట్లు తెలుస్తున్నది. "న్యూమోవిరిడే" కుటుంబానికి చెందిన "సింగిల్-స్ట్రాండెడ్ (ఏక చిక్కుకుపోయిన) ఆర్ఎన్ఏ (రైబో న్యూక్లిక్ ఆసిడ్)" శ్వాస సంబంధ వైరస్ ఒక ఏడాది లోపు వయస్సు కలిగిన చిన్నారుల్లో కూడా గమనించడం జరిగింది. ఈ వైరస్ వ్యాప్తి గురించి వెంటనే భయపడ వలసిన అవసరం లేదని వైద్య వర్గాలు భరోసా ఇస్తున్నప్పటికీ కరోనా మహమ్మా రి చేదు అనుభవం మానవాళిని భయకంపితులను చేస్తున్నది. హెచ్ఎంపివి వైరస్ చికిత్సకు ప్రత్యేకమైన "ఆంటీ-వైరల్ డ్రగ్స్ లేదా టీకా మందు" నేడు అందుబాటులో లేవని, అన్నివయస్సులవారికి ఈ వైరస్ సోకే అవకాశం ఉ ం ద ని తెలుపుతున్నారు. ఫ్లూ-లాంటి అనారోగ్య సమస్యలు బయట పడుతున్న ఈ వేళల్లో ఈ వైరస్ సోకిన 3 నుంచి 6 రోజుల్లో తన ప్రభావాన్ని చూపవచ్చని వివరిస్తున్నారు.*

*హెచ్ఎంపివి వైరస్ ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాప్తి చెందుతున్నట్లు గమనించారు. హెచ్ఎంపివి సోకిన వ్యక్తులు దగ్గడం, తుమ్మడం ద్వారా తుంపర్ల రూపంలో మరొకరికి సోకుతుంది. వైరస్ సోకిన వ్యక్తి నుంచి బయట పడే ద్రవాలను లేదా వ్యక్తులను ఇతరులు తాకడం. పీల్చడం, కరచాలనం చేయడం, ఆ ద్రవాలు పడిన ప్రదేశాలను ఇతరులు తాకడం, వారి ముక్కు/నోరు/నేత్రాలను తాకడం మొదలైన కారణాలతో హెచ్ఎంపివి ఇతరులకు సోకుతుంది. ఈ విషయాలను గమనిస్తూ కరోనా కాలంలో పాటించిన నియమనిబంధనలను (భౌతిక దూరాలు పాటించడం, క్వారంటైన్, మాస్కులు, సానిటైజర్లు) కూడా ఇప్పుడు పాటించవలసి వస్తుందని వైద్యులు సూచిస్తున్నారు.*

*శీతల వాతావరణంలో సులభంగా వ్యాప్తి చెందగల హెచ్ఎంపివి వైరస్ వ్యాప్తి భారత్ లాంటి ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే దేశాల్లో కొంత నెమ్మదిగా విస్తరిం చవచ్చని అంటున్న విషయాలు మనకు కొంత ఊరటను కలిగిస్తున్నాయి. ఇప్ప టికీ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎలాంటి హెచ్చరికలు చేయలేదని, అంత భయ పడవలసిన ప్రమాదం ఏదీ లేదని వైద్య ఆరోగ్య వర్గాలు ధైర్యాన్ని అందిస్తు న్నారు. అయినప్పటికీ "వ్యాధి చికిత్స కన్న వ్యాధి నివారణ మిన్న" అనే నినాదాన్ని గుర్తుంచుకొని మన జాగ్రత్తల్లో మనం ఉ ందాం, మన ఇంట్లోని పిల్లలు, వృద్ధులు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల విషయంలో జాగ్రత్తగా ఉందాం. చేతు లు కాలక ముందే ఆకులు సిద్ధం చేసుకుందాం, ప్రమాదం విరుచుకుపడక ముందే జాగ్రత్తలు తీసుకుందాం.*

# కొంచెం జాగ్రత్త!


చైనా లో తాజాగా వైరస్ వ్యాప్తి తో ఊపిరి తిత్తుల సంబంధిత వ్యాధి రోగులు తామరతంపగా పెరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఎప్పటిలాగే ఆ దేశం వాటిపై నిఖార్సయిన సమాచారం ఇతర దేశాల తో పంచుకోకపోవడంతో అనుమానాలు మరింత పెరుగుతున్నాయి.హ్యూమన్ మెటా న్యూమో వైరస్ కారకంగా తెలియవస్తోంది.అదే వైరస్ కేసులు ఇతర ప్రపంచ దేశాల్లో కూడా రిపోర్ట్ అవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలియజేసింది. భారత్ లో బెంగుళూర్ లో రెండు కేసులు బయటపడ్డాయి.అయితే వాటికీ, చైనా లో కేసులకు సంబంధం లేదని ఐసీఎమ్మార్ ప్రకటించింది.అది ఊరట.
ఈ నేపథ్యంలో భారత్ అప్రమత్తం గా ఉండడం అవసరం. కోవిడ్ వ్యాప్తి లో జరిగిన అనుభవాల ఆధారంగా కొంత జాగ్రత్త పాటించాల్సిన అవసరం ఉంది.ముఖ్యంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ వైరస్ వ్యాప్తి పట్ల సమాచారం వెంటవెంటనే అందజేసేటట్లు చూడాలి. చైనా,ఇతర దేశాల్లో పరిస్థితుల్ని దగ్గరగా గమనించాలి.ప్రజా ఆరోగ్య విభాగాల్ని,సంబంధిత యంత్రాంగాన్ని సమాయత్తం చేయాలి.ఆక్సిజన్ నిల్వలు,సిబ్బంది,సపోర్ట్ సిస్టమ్ లను రెడీ చెయ్యాలి. వీటన్నింటి కన్నా ముఖ్యంగా వ్యాప్తి నివారణ అంశాలపై దృష్టి పెట్టాలి. మాస్కుల వినియోగం,చేతుల శుభ్రత,గుంపుల నియంత్రణ తదితర అంశాలపై అవగాహన కలిగించాలి.కరోనా సమయంలో పాటించిన జాగ్రత్తలను ప్రజా సమూహాలు మళ్లీ అలవర్చుకోవాలి.
ముఖ్యమైన విషయమేమిటంటే ఈ హెచ్ ఎమ్ పీ వైరస్ కొత్తది కాదు..ప్రమాదకరమైనది కాదు.2001 నుండి తెలిసిందే.పిల్లల్లో శ్వాస సంబంధిత వ్యాధుల్లో 12 శాతం దీని వల్లే వస్తున్నాయి.పిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవాళ్ళ లో ప్రమాదకరం గా మారవచ్చు అన్న ఉద్దేశ్యం తో జాగ్రత్త పడాలి.శీతాకాలంలో సహజంగానే వైరస్ వ్యాప్తి ఎక్కువ. కాబట్టి కేసులు ఎక్కువ కనబడతాయి.
నివారణ జాగ్రత్తలతో వ్యాప్తి ని వీలైనంత తగ్గిస్తే వ్యాధి భారం సమాజంలో తగ్గుతుంది.ఆ కోణం లోనే ఆలోచించి,తదనుగుణంగా ఆచరిస్తే సరిపోతుంది.భయం అక్కర లేదు.బాధ్యత ఉంటే చాలు.

**డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.**
**9440836931.**

# దేవాలయాలపై ప్రభుత్వ పెత్తనం... భిన్న స్వరాలు

- **హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలనే డిమాండ్**
- **హైందవ శంఖారావాన్ని పూరించిన విశ్వహిందూ పరిషత్**
- **ఇతర మతాల్లో లేని పద్ధతి హిందూ దేవాలయాలపైనే ఎందుకని నిలదీత**
- **గుడిబైట చెప్పుల స్టాండ్ నుంచి దేవుడి దర్శనం వరకు అంతా వ్యాపారమేనని ఆవేదన**
- **దేవాలయాలపై ప్రభుత్వ నియంత్రణ పునాది పెకిలించాలనే డిమాండ్**

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**



దేశవ్యాప్తంగా ఉన్న హిందూ ఆలయాలకు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలన్న డిమాండ్తో విశ్వహిందూ పరిషత్ విజయవాడలో హైందవ శంఖారావాన్ని పూరించింది. ఆంధ్ర ప్రదేశ్ కేంద్రంగా ధార్మిక స్వాతంత్ర్య పోరాటం కోసం విశ్వ హిందూ పరిషత్ పిలుపు నిచ్చింది. హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలనే డిమాండ్తో దేశవ్యాప్తంగా సభలు నిర్వహించాలని నిర్ణయించారు. హిందూ దేవాలయాలపై ప్రభుత్వ పెత్తనంపై స్వామిజీలు ధర్మాగ్రహం వ్యక్తం చేశారు. ఇతర మతాల్లో లేని పద్ధతి హిందూ దేవాలయాలపైనే ఎందుకు అనిప్రశ్నించారు. గుడి బయట చెప్పులు విడిచిన దగ్గర నుంచి గర్భ గుడిలో దేవుడి దర్శనం వరకు అంతా వ్యాపారమేనంటూ ఆవేదన వ్యక్తం చేశారు.విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడు అలోక్ కుమార్, చిన్న జీయర్ స్వామి, కమలానంద భారతి స్వామితోపాటు వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని తమ అభిప్రాయాలను కుండ బద్దలు కొట్టిన విధంగా ప్రకటించారు. హిందూ దేవాలయాలకు పూర్తి స్వయం ప్రతిపత్తి కలిపిస్తూ చట్ట సవరణ చేయాలని హైందవ శంఖారావ సభ వేదికగా డిక్లరేషన్.. చేసింది. భారత దేశం ఆధ్యాత్మికతకు, సాంస్కృతిక సంపదకు కేంద్రమైన దేశంగా ప్రసిద్ధి పొందింది. వేల ఏళ్ల చరిత్ర కలిగిన దేవాలయాలు, కేవలం పూజా ప్రదేశా లు గానే కాకుండా, సామాజిక సమగ్రతకు, సాంస్కృతిక వారసత్వానికి సూచికలుగా నిలిచాయి. అయితే, ఈ దేవాలయాల నిర్వహణలో ప్రభుత్వ జోక్యం అనేది వాదప్రతివాదాలకు కారణమైంది. దేవాలయాల నిర్వహణలో ప్రభుత్వ పాత్ర పట్ల భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఆర్థిక నియంత్రణ:** దేవాలయాలు భక్తుల, కానుకలు, విరాళాల ద్వారా భారీ ఆదాయం పొందుతున్నాయి. వీటి వినియోగం పారదర్శకంగా ఉండేందుకు ప్రభుత్వం వీటి నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తోందని భావన.

**చరిత్రాత్మక నేపథ్యం:** బ్రిటిష్ కాలంలో దేవాలయాల పట్ల ప్రభుత్వ నియంత్రణ ప్రారంభమైంది. స్వాతంత్ర్యం తర్వాత ముఖ్యంగా హిందూ దేవాలయాల విషయంలో చాలా రాష్ట్రాలు కొన సాగించాయి.

**సాంఘిక సమగ్రత:** దేవాలయాల పాలనలో అవినీతి, విభజనలు, వివాదాలు లేకుండా ఉండేందుకు ప్రభుత్వ ప్రమేయం అవసరం అని అధికార వర్గాలు భావించాయి.

**పారదర్శకత అవసరం:** ఆలయ నిధులు సామాజిక సేవల కోసం వినియోగించడానికి పాలనలో పారదర్శకతను కల్పించడానికి ప్రభుత్వ నియంత్రణను ఆవశ్యకతగా భావించారు.

**ప్రభుత్వ నియంత్రణకు మద్దతు తెలిపే వాదనలు...**

**ఆర్థిక పారదర్శకత:** దేవాలయాల్లో సేకరించిన విరాళాలను భక్తుల అవసరాలకు లేదా సామాజిక సేవలకు వినియోగించడానికి ప్రభుత్వం చూస్తోంది.

**సమాజ సేవలు:** దేవాలయ నిధులు విద్యా సంస్థలు, ఆసుపత్రులు, అన్న దాన కార్యక్రమాలకు ఉపయోగించడంలో ప్రభుత్వ జోక్యం సమ-ర్థంగా పని చేస్తోంది.

**అవినీతి నివారణ:** కొన్ని ఆలయాల్లో కుటుంబాలు లేదా వ్యక్తుల ఆధిపత్యం ఉండటంతో, అవినీతికి ఆస్కారం ఉన్నందున ప్రభుత్వం జోక్యం చేసుకుంటుంది.

**పురాతన ఆలయాల సంరక్షణ:** చారిత్రకంగా ప్రాముఖ్యత కలిగిన ఆలయాల సంరక్షణ కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోంది.

**ప్రభుత్వ నియంత్రణకు వ్యతిరేక వాదనలు...**

**మత స్వాతంత్ర్యం హక్కు:** భారత రాజ్యాంగం ప్రతి మతానికి స్వతంత్రత హామీ ఇస్తుంది. దేవాలయాలపై ప్రభుత్వ నియంత్రణ ఈ హక్కును నెరవేర్చడంలో విఘాతం కలిగిస్తుందని విమర్శలున్నాయి.

**పెరుగుతున్న వివక్ష:** ఎక్కువగా హిందూ దేవాలయాలపైనే నియంత్రణ కొనసాగుతుండటం వివక్షగా భావిస్తున్నారు. ఇతర మతాల ప్రార్థనా స్థలాలు ప్రభుత్వ నియంత్రణకు దూరంగా ఉండటం ఈ వాదనకు బలం చేకూరుస్తోంది.

**నిధుల దుర్వినియోగం:** దేవాలయ నిధులు మత సంబంధిత కార్యక లాపాలకు కాకుండా ప్రభుత్వ ప్రాజెక్టులకు ఉపయోగించబడు తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

**ఆచారాల భంగం:** సంప్రదాయ పూజా విధానాలను, మతపరమైన ఆచారాలను కాపాడడంలో ప్రభుత్వం విఫలవవుతుందని విమర్శకులు పేర్కొంటున్నారు.

**భక్తుల హక్కుల విఘాతం:** దేవాలయాలను స్వతంత్రంగా నిర్వహించుకునే హక్కును భక్తుల నుంచి ప్రభుత్వం హరించుకుందని వ్యతిరేకులు వాదిస్తున్నారు.

**సందేహాలు, చర్చ అంశాలు:**

**ఆర్థిక నిర్వహణ:** ఆలయ నిధుల వినియోగం పూర్తిగా పారదర్శకంగా ఉందా? ప్రభుత్వం ఆ నిధులను మత సంబంధిత పనులకు కాకుండా ఇతర అవసరాలకు ఉపయోగిస్తోందా?

**సమతుల్యత సమస్య:** ప్రభుత్వం అన్ని మతాలకు సమానంగా వ్యవహరిస్తుందా? లేదా ఒకే మతం ఆలయాలపైనే నియంత్రణ కలిగి ఉందా?

**భక్తుల పాత్ర:** ?క్తులు దేవాలయ నిర్వహణలో మరింత చురుకుగా పాల్గొనగలిగే స్థాయికి ఎలా తీసుకురావాలి?

**సమాధానాలు, పరిష్కార మార్గాలు:**

**స్వతంత్ర ట్రస్టుల ఏర్పాటు:** దేవాలయాల నిర్వహణ కోసం భక్తులతో కూడిన స్వతంత్ర ట్రస్టులను ఏర్పరచడం. వీటిలో ప్రభుత్వ జోక్యం లేకుండా పారదర్శకమైన పాలన ఉండాలి.

**ఆర్థిక పారదర్శకత కోసం డిజిటలైజేషన్:** దేవాలయ విరాళాల లెక్కలు, ఖర్చుల వివరాలను డిజిటల్ ప్లాట్ఫారమ్ల ద్వారా అందుబాటులో ఉ ంచడం.

**చట్టసభా మార్పులు:** మతపరమైన స్వాతంత్ర్యాన్ని కాపాడేలా దేవాలయాలపై ప్రభుత్వ నియంత్రణను పరిమితం చేసే చట్టసభా మార్పులు చేయడం.

**ప్రజా భాగస్వామ్యం:** భక్తులచే దేవాలయ నిర్వహణలో చురుకైన పాత్రను ప్రోత్సహించడం.

**సాంస్కృతిక పరిరక్షణ:** సంప్రదాయ పూజా విధానాలు, ఆచారాలను కాపాడే విధంగా దేవాలయాలకు ప్రత్యేక నిబంధనలు అమలు చేయడం.

దేవాలయాలపై ప్రభుత్వ పెత్తనం చర్చనీయాంశంగా ఉంది. దేవాలయాలు కేవలం మతపరమైన కేంద్రాలుగానే కాకుండా, భారతీ-య సాంస్కృతిక వారసత్వానికి జీవనాధారాలుగా ఉంటాయి. అందువల్ల, దేవాలయాల నిర్వహణలో సమతుల్యత, పారదర్శకత, మరియు భక్తుల హక్కులను కాపాడడం చాలా ముఖ్యం. ప్రభుత్వమూ, ప్రజలూ, మరియు భక్తులూ కలిసి పనిచేయడం ద్వారా ఆలయాల పరిపాలనలో మెరుగుదల సాధ్యమవుతుంది.

# దయ, కరుణ లేని ఇజ్రాయెల్

- **ఎవరు మరణిస్తున్నారో తెలియనంతగా జరుగుతున్న దాడులు**
- **విపరీత చలిలో పాపం పసిపిల్లలు, గర్భిణీ స్త్రీల అవస్థలు**
- **రోజు రోజుకూ చాలా భయంకరంగా మారుతున్న గాజ లో పరిస్థితులు**
- **పౌష్టిక ఆహారం దేవుడెరుగు కనీసం ఒక బ్రెడ్ ముక్క కూడా దొరకడం గగనం**
- **శాంతి కోసం తపన పడే ఐక్యరాజ్య సమితి చర్యలు ముందుకు పడటం లేదు**



**కనుమ ఎల్లారెడ్డి,**
**93915 23027**

ఇజ్రాయిల్ దాడులకు అంతు లేకుండా పోతోంది. దాడులకు ఎవరు మరణిస్తున్నారో ఇజ్రాయెల్ కు తెలియడం లేనట్లు ఉంది. ఒక వేళ తెలిసి పసి పిల్లలను, గర్భిణీ స్త్రీలను పొట్టన పెట్టుకుంటుందా. దాడిలో పసిపిల్లలే ఎక్కువ అని తెలుస్తోంది. విపరీత చలిలో పాపం పసిపిల్లలు, గర్భిణీ స్త్రీల అవస్థలు చూస్తుంటే ఎంతటి కర్కశ హృదయం కలవారైనా కరిగిపోవాల్సిందే. కాని ఇశ్రాయేల్ కు ఇవేమి పట్టనట్లు ఉంది. హమాస్ అంతమే దాని ప్రధాన ఆశయం. అయితే పగ దానిపై ఉ ండాలి కాని పసిపిల్లలు ఏం చేశారాని. దానికి తోడు గర్భిణీ స్త్రీలు. గాజ లో పరిస్థితులు చాలా భయంకరంగా ఉన్నాయి. వాళ్ళు బిక్కు బిక్కు మంటూ కాలం గడుపుతున్నారు. కనీసం తల దాచుకునే దానికి కూడా సరైన దుప్పట్లు లేవు. ముడుచుకుని గడ్డ కట్టే చలిలో వణుకుతూ చస్తున్నారు. సహాయం చేయడానికి కూడా ఎవరూ ముందుకు రావడం లేదు. పౌష్టిక ఆహారం దేవుడెరుగు కనీసం ఒక బ్రెడ్ ముక్క కూడా దొరకడం గగనమైంది కడుపు నింపుకోవడానికి వాళ్ళు పడే అవస్థలు చూస్తే ఎవరికైనా గుండె తరుక్కుపోతుంది. ఇంతటి అమానుషమైన చర్యలకు ఇజ్రాయెల్ పాల్పడటం శోచనీయం. ఐక్యరాజ్య సమితి అనుభంద సంస్థ అయిన యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ ఫండ్ (యూనిసెఫ్ ) పిల్లల అభివృద్ధి కోసమే, అది ఎటు వంటి ప్రకటనలు చేయడం లేదు. ఈ విషయంలో 'ప్రపంచ ఆహర సంస్థ' కూడా చేష్టలుడిగినట్లు ఉంది. ఆదుకోవాల్సిన సంస్థ మౌనంగా ఉండటం, శాంతి కొరకు తపన పడే ఐక్యరాజ్య సమితి యొక్క చర్యలు ముందుకు పడటం లేదు.దీనికి ప్రపంచ దేశాలు ఏమి చేస్తు న్నాయో అర్థం కాదు. శాంతి, సుస్థిర అభివృద్ధి అనే మాటలు శిఖరాగ్ర సమావేశాలలో నాయకులు కలసి కొన్నప్పుడే చేతులు ఊడి పోయేలా కరచలనం చేస్తుంటారు.
దానికి తోడు పెదవులపై వారి చిరునవ్వు. అది అప్పటి వరకే తరువాత వారి ప్రకటనలు మరో విధంగా ఉంటాయి.మొత్తానికి ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఆపేటట్లు లేదు. శాంతి ప్రక్రియలకు ఖతర్ లో అడుగు ముందుకు పడితే సంతోషమే. అయితే హమాస్ కూడా ఇజ్రాయెల్ పట్ల స్నేహాభావం చూపాలి. ఇటీవల ఓ 19 సంవత్సరాల ఇజ్రాయెల్ అమ్మాయిని పాలస్తీనా భందించటం చూస్తేశాంతికి అడ్డు కట్ట పడుతుందేమో ననిపిస్తుంది. ఆ అమ్మాయి అనే మాటలలో సత్యం ఉన్నట్లు కనిపిస్తోంది.
మా అవస్థలు, మా బతుకు మీకు పట్టదా, పౌరుల సంక్షేమం కోసమే కదా ప్రభుత్వాలు ఉండేది అని చెప్పడం ఇరు పక్షాలకు,నేతలకు కనువిప్పు కల్పిస్తే చాలు. కాని ఇజ్రాయెల్ ఆ దిశలో చర్యలు తీసుకోదు. హమాస్ ఇజ్రాయెల్ పౌరుల బందిల పైనే పట్టు సాధిస్తోంది. హమాస్ చెర లోని మా పౌరులను విడుదల చేయాలని ఇజ్రాయెల్ వాదన. ఇదే ఇరు పక్షాల మధ్య సయోధ్యకు ప్రధాన అవరోధంగా ఉంది. అందుకే ఇజ్రాయెల్ కాల్పుల మోత మొగిస్తోంది. ఇజ్రాయెల్ దాడిలో చాలా వరకు హమాస్ నాయకులు హతం అయినట్లు తెలుస్తోంది. ఇక్కడ ఇజ్రాయెల్ , గాజ లోని పిల్లల, గర్భిణుల పై దాడి చేయక దయ, జాలి, కరుణ, ప్రేమ చూపాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే విశ్వ మానవాళికి ప్రేమను పంచిన క్రీస్తు భోదనలు ఇజ్రాయెల్ పట్టించుకోవడం లేదా!. క్రీస్తు మంచితనం ఇకనైనా నెతన్యాహు గ్రహిస్తే మేలు.ఒక హెచ్చరిక జారీ చేసి హమాస్ కు గడువు ఇచ్చి దారికి తెచ్చుకుంటే కాల్పుల విరమణ ఆగిపోతుంది. దాడులు ప్రతి దాడులు చేయకుండా, పౌరులను బందించకుండా ఉంటే శాంతి ఫలించినట్లే. రెండు శాంతి పక్షం వహిస్తాయని ఆశిద్దాం.

# వంటింట్లో సైతం ఏఐ మాయాజాలం





ఇప్పటికే వైద్యరంగం నుంచి వాణిజ్య రంగం వరకూ ఇలా ప్రతి రంగం ఏఐ ఆధీనంలోకి వచ్చిన విషయం మనందరికి విధితమే.అయితే తాజాగా వంటింట్లో సైతం తమ మాయాజాలం ప్రదర్శించేందుకు (ఏఐ ) అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిద్ధంగా ఉండటాన్ని బట్టి ఖచ్చితంగా కృత్రిమ మేధ మానవ మేధను తలదన్నే స్థాయికి ఎదుగుతోంది అనే మాట సత్య దూరం కాదు.ఇంతకాలం బొగ్గుల కుంపట్ల నుంచి గ్యాస్ స్టావ్ ల వరకు సాగిన వంటింటి ప్రస్థానం ఇప్పుడు కొత్త మలుపు తీసుకుంటుండటం ఓ చెప్పుకొదగ్గ విశేషం.అంటే ఇదివరకు శ్రమకు మారుపేరైనా వంటింటి పని ఏఐ పుణ్యమా అని స్మార్ట్ గా మారబోతుంది అన్న మాట. అందులో భాగంగా స్మార్ట్ స్టావ్ లు,ఓవెన్లు,రిఫ్రిజిరేటర్ల లో ఏఐ తో పనిచేసే పరికరాలు మనకు స్వాగతం చెప్పబోతుండటం ఎంతైనా హర్షణీయమైన పరిణామం.అంతేకాదు అతిత్వరలో ఏఐ రోబోలు ఇంటి మనుషులుగా మారి వండి వారుస్తాయి,అలాగే షెఫ్,సర్వెంట్ గా ఇలా రక రకాల పాత్రల్లో సేవలను అందించేందుకు ఈ రోబో లు సంసిద్ధంగా ఉండటాన్ని బట్టి ' పాత ఓక రోత కొత్త ఒక వింత ' లా మనకు ఖచ్చితంగా అన్పించి తీరుతుంది అన్న మాట.ఇక వంటలను వేగవంతం చేయడం,రకరకాల రెసిపీలతో వండి పెట్టడమే లక్ష్యంగా చేసుకొని రూపొందిన ' కోడీ 29 ' కుకింగ్ రోబో ఆప్షన్స్ బట్టి 1500 వంటకాలను అందించడంతో పాటు,ఇది 21 రకాల మోడ్స్ తో పనిచేస్తుంది.అంతర్ నిర్మితంగా వున్న డిస్ ప్లేలో,కృత్రిమ మేథస్సు సాయంతో ఇది బహు బాగా ఉపయోగపడటం అనేది ఎంతైనా ఈ ఆధునిక కాలంలో టెక్నాలజీ ఎలా కొత్త పుంతలు తొక్కుతున్నదో అనే దానికి ప్రత్యక్ష నిదర్శనం వంటింట్లోకి ఈ రోబో ల ప్రవేశం అనే మాట అక్షర సత్యం.ఇలా (ఏఐ) అర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పాకశాస్త్రంలో సైతం ప్రవేశం గావించి భవిష్యత్ లో వంటశాలలన్నీ ఏఐ వశమైతే డేటా గొప్యతకు భంగం వాటిల్లడం,ఉద్యోగ భద్రతకు భరోసా లేకపోవడం,వంటల తయారీలో మానవ ప్రాధాన్యత తగ్గడం,మనుషుల మధ్య ఆర్థిక,సామాజిక అంతరాలు పెరగడం వంటి ఎన్నో సమస్యలు తలేత్తవచ్చని సామాజికవేత్తల్లో ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో,అలాంటి ఆందోళనలు ఏమి అవసరం లేదని ఆ సవాళ్ళను ఏఐ అధిగమిస్తుందని కూడా చాలామంది ధీమా వ్యక్తం చేస్తుండటం ఓ గొప్ప శుభ పరిణామమే మరీ.ఏదిఏమైనా మనిషి శ్రమను ప్రతిస్థాయిలో తగ్గించడానికి రోబో ల తయారీలో ఎన్నో ప్రయోగాలు,నూతన ఆవిష్కరణలు జరుగడం,ఇంకా జరుగుతూనే ఉండటాన్ని బట్టి ఇక నుంచి ఏఐల ప్రవేశం ప్రతి రంగంలో అత్యవసరం అనే వాస్తవం మన కళ్ళ ముందు సాక్షాత్కరిస్తున్నది.అంతేకాదు పాఠాలు చెప్పే టీచర్ల దగ్గర నుంచి యుద్ధం చేసే సైనికుల వరకు ఇలా ప్రతి రంగంలోనూ మనిషి శారీరక శ్రమకు,కష్టానికి రీప్లేస్ మెంట్ కావాలంటే అది ఒక్క రోబో తోనే సాధ్యమన్నట్లుగా దూసుకుపోతున్నది ప్రస్తుత ఆధునిక టెక్నాలజీతో కూడిన ఏఐ.ఏమైనా మనిషి సామాన్యంగా చేయగలిగే పనులు అయిన ఆమ్లెట్ లేదా దోసె పెనంపై వేసి కాల్చడమా,పాలలో కాఫీ పొడి వేసి కలిపి కాఫీ పెట్టడమా,అలాగే ఓక బరువైన వస్తువును ఓక చోట నుండి మరో చోటికి తరలించడం,ఇలా మనిషి చేయగలిగే ఇత్యాది పనులన్నింటిని ఓక మరబొమ్మ నేర్చుకోవడం అంటే మాటలు కాదు.అయితే ఇప్పటికే అనేక రంగాలలో 'అసాధ్యాల్ని సుసాధ్యం చేసిన' రోబో మరమనుషులకు శిక్షణ ఇస్తే వంటింటి పనులు సైతం అవి నేర్చుకోవడం ఏమంత కష్టం కాబోదు.అన్నింటికి మించి భవిష్యత్ లో ఏఐ రోబో వంటింటికి వస్తే మానవమాత్రులం అయిన మనం వంట గదిలోకి అడుగుపెట్టాల్సిన పనే ఉండదు. హెూటల్స్ లో ఆర్డర్ ఇచ్చినట్లు మెనూ చూసుకుని ఆర్డర్ ఇచ్చుకోవడమే తరువాయిమరీ!ఏఐ నా మజానా! వంటింట్లో ఏఐ టెక్నాలజీ చేయబోతున్న మాయాజాలనికి మనమంతా మనస్ఫూర్తిగా,హృదయపూర్వకంగా స్వాగతం సుస్వాగతం చెబుదాం!జైహింద్!

**- బుగ్గన మధుసూదనరెడ్డి, 9000369660**

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# 'భారత్ పోల్' పోర్టల్ ప్రారంభం

■ అంతర్జాతీయ పోలీసుల సహకారం తీసుకునేలా ప్రత్యేక వ్యవస్థ ■ ప్రారంభించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా

ఢిల్లీ: కేసుల సత్వర విచారణ కోసం కేంద్ర ప్రభుత్వం సరికొత్త వ్యవస్థను ఆవిష్కరించింది. భారత్ పోల్ పేరిట తీసుకొచ్చిన పోర్టల్ను మంగళవారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభించారు. అంతర్జాతీయ కేసుల విషయంలో కొత్త శకం ప్రారంభమైనట్లేనని ఈసందర్భంగా మంత్రి అభివర్ణించారు. దర్యాప్తు సంస్థలు సరికొత్త సాంకేతిక పద్ధతులను వినియోగించుకొని పరారీలో ఉన్న నేరగాళ్లను అదుపులోకి తీసుకునేందుకు ఇది ఉపకరించనుంది. ఏజెన్సీలు వేగవంతంగా అంతర్జాతీయ పోలీసుల సహకారం తీసుకునేందుకు సీబీఐ (సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) సహకారంతో దీనిని అభివృద్ధి చేశారు."కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన దర్యాప్తు సంస్థలు ఇంటర్పోల్తో సులువుగా కనెక్ట్ అయ్యేందుకు ఇది వీలు కల్పిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఎదుర్కొంటున్న సవాళ్లను గమనించి, మన వ్యవస్థల్లో మార్పులు చేసుకోవాల్సిన, ఆధునిక సాంకేతికతలను ఉపయోగించాల్సిన సమయం ఇది. ఆ దిశగా భారత్పోల్ అనేది ఒక అడుగు" అని అమిత్ షా వెల్లడించారు. ఈ కొత్త వ్యవస్థతో పాటు, మూడు నేర చట్టాల గురించి రాష్ట్రాలకు శిక్షణ ఇచ్చే బాధ్యతను సీబీఐ తీసుకోవాలని ఈసందర్భంగా కోరారు.





# అధికార మార్పిడిని క్లిష్టతరం చేస్తున్న బైడెన్

■ జో బైడెన్పై డొనాల్డ్ ట్రంప్ సంచలన ఆరోపణలు ■ అధికార మార్పిడిని క్లిష్టతరం చేసేందుకే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ అంటూ ఆగ్రహం

వాషింగ్టన్ : ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు జో బైడెన్పై కాబోయే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు. తనకు అధికార మార్పిడి చేసే ప్రక్రియను క్లిష్టతరం చేసేందుకు అవసరమైన అన్ని రకాల ప్రయత్నాలను బైడెన్ చేస్తున్నారని ఆరోపించారు. పదవీ కాలం కొన్ని వారాలే మిగిలి ఉన్న ప్రస్తుత తరుణంలో పర్యావరణం, ఇతరత్రా చట్టాలపై బైడెన్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆదేశాలే ఇందుకు నిదర్శనమని ట్రంప్ విమర్శించారు. ఈమేరకు తన సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు. 'లాఫేర్ డిపార్ట్మెంట్ నుంచి మొదలుకొని గ్రీన్ న్యూ స్కాం దాకా అమెరికా సంపదను ఆవిరి చేసే వివాదాస్పద అంశాలపై బైడెన్ హుటాహుటిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు జారీ చేశారు. ఇవన్నీ హాస్యాస్పద చర్యలు. వాటికి భయపడొద్దు. నేను దేశాధ్యక్ష పగ్గాలు చేపట్టగానే బైడెన్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లను తొలగిస్తా' అని ట్రంప్ పేర్కొన్నారు. దేశాధ్యక్ష ఎన్నికల ఫలితాలను అమెరికా కాంగ్రెస్ సంయుక్త సమావేశం ధ్రువీకరించిన కొన్ని గంటల్లోనే ట్రంప్ ఈ ప్రకటన విడుదల చేయడం గమనార్హం.

**కొత్తగా ఆయిల్ డ్రిల్లింగ్పై బ్యాన్ ?**

'నేను అధ్యక్షుడినై అయ్యాక అమెరికాలోని ఈస్ట్ కోస్ట్, కాలిఫోర్నియా, ఒరెగాన్, వాషింగ్టన్ స్టేట్లలో కొత్తగా ఆయిల్, నేచురల్ గ్యాస్ డ్రిల్లింగ్ను ఆపేస్తాను. అలస్కా తీరం, మెక్సికో తూర్పు తీరం, ఉత్తర బేరింగ్ సముద్రంలోని కొన్ని ప్రాంతాల్లోనూ డ్రిల్లింగ్ను బ్యాన్ విధిస్తాను' అని ఇటీవలే ట్రంప్ అనౌన్స్ చేశారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ఆయిల్ డ్రిల్లింగ్కు అనుమతులు మంజూరు చేస్తూ ఇటీవలే బైడెన్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లను జారీ చేశారు.



**ట్రంప్ కార్యవర్గం రెడీ**

47వ అమెరికా అధ్యక్షుడిగా జనవరి 20న ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. తాను ఏర్పాటు చేయనున్న కొత్త ప్రభుత్వం కోసం కార్యవర్గాన్ని ఆయన ఇప్పటికే ఎంపిక చేసుకున్నారు. అందులో చాలామంది భారత సంతతి వారికి కూడా ఛాన్స్ దక్కింది. తన ప్రభుత్వంలో ఉండనున్న వారి వివరాలను వైట్ హౌస్కు ట్రంప్ ఇప్పటికే పంపారు.

ఇక తనపై ఉన్న నేరాభియోగాలు, వివిధ కేసులు రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నవని ట్రంప్ అంటున్నారు. ఇదే అంశాన్ని కోర్టుల ఎదుట వినిపిస్తున్నారు.

## ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

**షెడ్యూల్ ప్రకటించిన ఈసీ**

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ ఎన్నికల షెడ్యూల్ను కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ప్రకటించింది. 70 శాసనసభ స్థానాలున్న ఢిల్లీ కి ఒకే విడతలో ఫిబ్రవరి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్ కుమార్ వెల్లడించారు.

**ఢిల్లీ ఎన్నికల తేదీలివే..** నోటిఫికేషన్ విడుదల : జనవరి 10
నామినేషన్ల సమర్పణకు చివరి తేదీ: జనవరి 17
నామినేషన్ల పరిశీలన : జనవరి 18




నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ : జనవరి 20
పోలింగ్ తేదీ : ఫిబ్రవరి 5
ఓట్ల లెక్కింపు : ఫిబ్రవరి 8

ఢిల్లీలో మొత్తం 1.55 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2.08 లక్షల మంది తొలి ఓటర్లు ఉన్నట్లు సీఈసీ తెలిపారు. 13,033 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అన్ని కేంద్రాల్లో వెబ్కాస్టింగ్ను అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. 85 ఏళ్ల పైబడిన వారికి ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయాన్ని కల్పించనున్నట్లు తెలిపింది.

# టిబెట్ లో భారీ భూకంపం

■ 6.8 తీవ్రతగా రిక్టర్ స్కేల్ పై నమోదు ■ - 95 మంది మృతి - 130 మందికి తీవ్రగాయాలు ■ నేపాల్, చైనా, భారత్లో పలు చోట్ల కంపించిన భూమి



టిబెట్ : చైనాలోని టిబెట్ అటానమస్ రీజియన్లోని జిగాజ్ నగరంలో మంగళవారం ఉదయం 6.8 తీవ్రతతో భూకంపం సంభవించింది. దీనితో పలు భవనాలు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద పలువురు చిక్కుకున్నట్లు సమాచారం. ఈ భూకంపం ధాటికి 95 మంది మరణించగా, మరో 130 మంది తీవ్రగాయాలయ్యాయి. అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు. పశ్చిమ చైనాలో, నేపాల్ సరిహద్దుకు సమీపంలోని టిబెట్ రీజియన్లోని పర్వత ప్రాంతాల్లో దాదాపు 10 కిలోమీటర్ల లోతులో 6.8 తీవ్రతతో భూకంపం సంభవించిందని చైనా ఎర్త్క్వేక్ నెట్వర్క్స్ సెంటర్ తెలిపింది. నేపాల్-టిబెట్ సరిహద్దుకు 93 కి.మీ దూరంలో ఉన్న లబుచె ప్రాంతంలో మంగళవారం ఉదయం 6.35 గంటలకు ఈ భూకంపం సంభవించింది. దీని తీవ్రతతో నేపాల్ రాజధాని కాఠ్మాండూ సహా పలు జిల్లాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. టిబెట్ రాజధాని లాసా నుంచి 380 కి.మీ దూరంలో ఉన్న భూకంప కేంద్రం నుంచి 5 కి.మీ పరిధిలోనూ భూమి కంపించింది. ఖుంబు హిమాలయ ప్రాంతంలో లోబుట్సేకు 90 కి.మీ దూరంలో ఉన్న చైనాలోని టింగ్రి కౌంటీలోని జిజాంగ్ కేంద్రంగా భూకంపం సంభవించినట్లు గుర్తించారు. భారత్, అమెరికాలు ఈ భూకంప తీవ్రతను 7.1గా పేర్కొన్నాయి.

**నేపాల్లో భూప్రకంపనలు :** హిమాలయ దేశం నేపాల్లో కూడా భూకంపం వణికించింది. మంగళవారం ఉదయం రిక్టర్ స్కేలుపై 4, 5తీవ్రతతో కనీసం ఆరడజనుసార్లు భూమి కంపించింది. దీనితో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే భూకంపం వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు ఎలాంటి సమాచారం లేదని అక్కడి అధికార వర్గాలు తెలిపాయి.

**భారత్లోనూ భూప్రకంపనలు:** ఈ ప్రకంపనల ప్రభావం భారత్లోని ఉత్తరాది రాష్ట్రాలపై కూడా కనిపించింది. ఢిల్లీ-ఎన్సీఆర్, బంగాల్, బిహార్ సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించినట్లు సమాచారం. అటు చైనా, భూటాన్, బంగ్లాదేశ్లోని పలు ప్రాంతాల్లోనూ ప్రకంపనలు సంభవించాయి. నేపాల్లో తరచూ భారీ భూకంపాలు సంభవిస్తుంటాయి. 2015 ఏప్రిల్లో ఇక్కడ 7.8 తీవ్రతతో సంభవించిన భూకంపం కారణంగా దాదాపు 9వేల మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే

# చైనాలో మళ్లీ లాక్డౌన్ తప్పదా..?

■ కొత్త వైరస్లు చైనా నుండి పుట్టుకొస్తున్నాయా..? ■ ఆసుపత్రులన్నీ కిక్కిరిసిపోతున్న ఫోటోలూ, వీడియోలు చక్కర్లు ■ చైనాలో హెల్త్ ఎమర్జెన్సీ విధించారనీ ఘోషిస్తున్న సామాజిక మాధ్యమం ■ వైరస్ని పర్యవేక్షించేందుకు చైనాలో కొత్త వ్యవస్థ ఏర్పాటు ■ ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలన్న వైద్య నిపుణులు ■ తెలంగాణ, మహారాష్ట్ర, ఢిల్లీ, పలు రాష్ట్రాలు అధికారిక ప్రకటన




బీజింగ్ : చైనాలో అసలేం జరుగుతుంది? మళ్లీ లాక్డౌన్ తప్పదా..? మరోసారి ప్రపంచం లాక్ డౌన్ కానుందా..? చాలా మంది దీనిపై ఆందోళన చెందుతున్నారు. చైనాలో కొత్త వైరస్ వచ్చిందనే వార్తతో ప్రపంచదేశాలన్నీ అప్రమత్తమయ్యాయి. ఈ కొత్త వైరస్తో చైనాలో హెల్త్ ఎమర్జెన్సీ విధించారనీ%ూ% ఇప్పటికే, జపాన్లో వేల కొద్దీ కేసులు నమోదవుతున్నాయనే వార్తలు వస్తున్నాయి. మరోవైపు, ఇండియాలో కూడా తాజాగా రెండు కేసులు నమోదైనట్లు తెలుస్తోంది. ఇక, ముంబయ్లో జనవరి 9 నుండి 12 వరకూ లాక్ డౌన్ విధిస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ పరిణామాలన్నీ చూస్తేంటే.. మళ్లీ లాక్ డౌన్ తప్పదా..? అనే సందేహాలు వస్తున్నాయి.

**కొవిడ్-19 విజృంభించిన ఐదేళ్లకు చైనాలో కొత్త వైరస్ కలకలం :** చైనా నుండి కొత్త వైరస్లు పుటుకొస్తున్నాయా..? మరోసారి చైనా ప్రపంచంలో అలజడి సృష్టించనుందా..? ఈ అనుమానాలు ఎందుకు వస్తున్నాయంటే.. ప్రస్తుతం, కొత్త వైరస్ ఒకటి చైనా ప్రజల్ని ఊపిరాడకుండా చేస్తుందనే వార్త ప్రచారంలో ఉంది. ఇప్పుడు, సోషల్ మీడియా అంతా దీనికి సంబంధించిన సమాచారమే వైరల్ అవుతోంది. వైరస్ బారినపడిన పేషెంట్లతో ఆసుపత్రులన్నీ కిక్కిరిసిపోతున్న ఫోటోలూ, వీడియోలు చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పటికే, చైనా ప్రభుత్వం హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించదనే వార్త అందర్నీ ఆందోళనకు గురిచేస్తుంది.

**14 ఏళ్లలోపు పిల్లకు, వృద్ధులకు ప్రమాదకరం :** ప్రపంచవ్యాప్తంగా కొవిడ్-19 విజృంభించిన సరిగ్గా ఐదేళ్లకు చైనాలో కొత్త వైరస్ కలకలం సృష్టిస్తోంది. దీని పేరు హ్యూమన్ మెటాన్యుమోవైరస్-హెచ్ఎంపివి . పలు నివేదికల ప్రకారం ఈ వైరస్ అతి వేగంగా విస్తరిస్తోంది. ఈ వైరస్ కారణంగా చైనాలోని పలు చోట్ల ఇప్పటికే హాస్పిటల్స్, స్మశానాలు కిక్కిరిసిపోతున్నాయని అంటున్నారు. జపాన్లో కూడా వైరస్ విజృంభిస్తోందట. మరోవైపు, భారత్లో తాజాగా ఈ వైరస్ కేసులు రెండు నమోదయ్యాయి. 14 ఏళ్లలోపు పిల్లకు, వృద్ధులకు ప్రమాదకరమని చెబుతున్న ఈ వైరస్ ఎందుకింత భయపడుతోంది?

**చైనా అత్యవసర పరిస్థితిని కూడా ప్రకటించిందని వార్త :** గతంలో కరోనా మహమ్మారి ప్రారంభమై ప్రపంచాన్ని కుదిపేసిన పరిస్థితి గుర్తుకు తెస్తూ, ఈ కొత్త వైరస్పై చైనా అత్యవసర పరిస్థితిని కూడా ప్రకటించిందని వార్తలు వస్తున్నాయి. కానీ ఇందులో ఎంత నిజం ఉందన్నది ఇంకా స్పష్టత రాలేదు. అయితే, తాజా పరిస్థితులను ఆరోగ్యశాఖ అధికారులు అత్యంత తీవ్రంగా పరిగణించి, పర్యవేక్షిస్తున్నట్టు తెలుస్తోంది. డిసెంబర్ 16-22 వారంలో ఇన్ఫెక్షన్తో చైనా ఆసుపత్రుల్లో చేరిన వారి సంఖ్య పెరిగినట్టు డేటా చెబుతోంది. అయితే, శీతాకాలంలో ఊపిరితిత్తులకు సంబంధించి అనేక రోగాలు వెలుగులోకి వస్తాయనీ.. ఇందులో భాగంగానే, ఈ ఏడాది మరిన్ని ఎక్కువ కేసులు వచ్చాయని చైనా అంటోంది.

**వైరస్ని పర్యవేక్షించేందుకు చైనాలో కొత్త వ్యవస్థ ఏర్పాటు :** మరోవైపు, "చైనాలో అనేక వైరస్లు ఒకేసారి వ్యాపిస్తున్నాయనీ.. వీటిల్లో ఇన్ఫ్లుయెంజా ఏ, హెచ్ఎంపీవీ, మైకోప్లాస్మా న్యుమోనియా, కొవిడ్-19 ఉన్నాయనీ.. వీటి వల్ల ఆసుపత్రులు, క్రిమేషన్ గ్రౌండ్లు కిక్కిరిసిపోతున్నట్లు.. మరీ ముఖ్యంగా పిల్లల ఆసుపత్రుల్లో రోగుల తాకిడి విపరీతంగా పెరిగిపోయింది" అని సార్స్- సీఓవీ-2 అనే ఎక్స్ అకౌంట్ కొన్ని ఫోటోలను పోస్ట్ చేసింది. అలాగే, న్యుమోనియా తరహా వైరస్ని పర్యవేక్షించేందుకు కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు చైనా అధికారులు చెప్పినట్లు రాయిటర్స్ కూడా ఒక కథనం ప్రచురించింది. దీనితో, ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు పెరిగాయి.

**ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలన్న వైద్య నిపుణులు :** 2019 డిసెంబర్లో చైనాలో కరోనా మహమ్మారి మొదలై మూడు నెలల్లోనే ప్రపంచమంతా వ్యాపించింది. అంతర్జాతీయంగా ప్రజల జీవనశైలిని మార్చేసిన ఈ వైరస్ భయంతో మరోసారి ఇలాంటి విపత్తు తలెత్తకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు కూడా సూచిస్తున్నారు. అప్పటి అనుభవాలను దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వం అన్ని చర్యలు ముందుగా చేపట్టాలని చెబుతున్నారు. హెచ్ఎంపివి విస్తరణపై సమర్థవంతమైన నియంత్రణ చర్యలు తీసుకోకపోతే లాక్ డౌన్ పరిస్థితులు మళ్లీ రావొచ్చని నిపుణులు అంటున్నారు.

**తెలంగాణ, మహారాష్ట్ర, ఢిల్లీ, పలు రాష్ట్రాలు అధికారిక ప్రకటన :** ఈ వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజలు ప్రభుత్వ సూచనలను పాటించాలనీ.. ముందస్తు జాగ్రత్తలతో సామాజిక దూరం, మాస్కుల వినియోగించాలని తెలంగాణ, మహారాష్ట్ర, ఢిల్లీ వంటి పలు రాష్ట్రాలు అధికారిక ప్రకటన చేశాయి. ఈ కొత్త మహమ్మారిని అడ్డుకునేందుకు ఇప్పటి నుంచే భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దేశాల మధ్య ప్రయాణాలు, వాణిజ్య సంబంధాల వల్ల వైరస్ ఇతర దేశాలకు వ్యాపించే అవకాశం ఉంటుంది గనుక, అన్ని దేశాలు సంయుక్తంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ఇలాంటి విపత్తులను నివారించవచ్చని అంటున్నారు. మరోవైపు, చైనా దీనికి సంబంధించిన డేటాను స్పష్టంగా బయటకు చెప్పక పోవడంతో అనుమానాలు పెరుగుతున్నాయి.

**దగ్గు, జలుబు , శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది :** హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ అనే ఈ వైరస్ బారిన పడిన వారిలో దగ్గు, జలుబు , శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. మానవ న్యుమోనియా వైరస్ కేసులు నిరంతరం పెరుగుతున్నాయని చైనా ఇప్పటికే చైనీస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ తెలిపింది. రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో ఈ వైరస్ కేసులు ఎక్కువ నమోదౌతున్నాయనీ.. ఇప్పటికే ఏదైనా శ్వాసకోశ వ్యాధి ఉన్నవారికి ఎక్కువ ప్రమాదం ఉందని చెబుతున్నారు. ఈ వైరస్ అంటువ్యాధి కాగా.. ఒకరి నుండి మరొకరికి వేగంగా వ్యాపిస్తుంది కాబట్టి.. చైనా ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉన్నట్లు పేర్కొంది.

**శ్వాసకోశ వ్యాధి ఉన్నవారికి ఎక్కువ ప్రమాదం :** వైరస్ నిరోధించడానికి పెద్ద ఎత్తున పరీక్షలు కూడా జరుగుతున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ వైరస్ ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది , కొన్నిసార్లు ఇది న్యుమోనియా, ఆస్తమా లేదా క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ప్రమాదకరంగా ఉంటుంది. సాధారణంగా ఈ వైరస్ కేసులు పిల్లలలో కనిపిస్తాయి. కొన్ని సందర్భాల్లో, ఇది పిల్లలలో సాధారణ వ్యాధి అయిన %=ూం% సంక్రమణను పోలి ఉంటుంది. దీంతో పిల్లల్లో దగ్గు, జలుబు, జ్వరం వంటి సమస్యలు వస్తాయని చెబుతున్నారు.

**2001లో కనుగొన్న హ్యూమన్ మెటాప్ న్యూమోవైరస్ (హెచ్ఎంపివి ) :** చైనాలో ప్రస్తుతం విజృంభిస్తున్న హ్యూమన్ మెటాప్ న్యూమోవైరస్ 2001లో కనుగొన్నారు. శ్వాసకోశ సమస్యలను కలిగించే ఈ వైరస్ సంబంధిత కేసులు శీతాకాలంలో మరింతగా పెరుగుతాయని వైద్య నిపుణులు అంటున్నారు. అయితే, ప్రపంచవ్యాప్తంగా పిల్లలలో 10% నుండి 12% శ్వాసకోశ వ్యాధులు హెచ్ఎంపివి వల్ల సంభవిస్తాయి. చాలా సందర్భాలలో తేలికపాటి కొన్ని లక్షణాలు ఉంటాయి. అయితే, 5% నుండి 16% మంది పిల్లలు న్యుమోనియా అభివృద్ధి చెందే ప్రమాదం ఉంది. న్యుమోనియా అనేది ఒక ప్రమాదకరమైన వ్యాధి, ఇది సకాలంలో నియంత్రించబడకపోతే ప్రాణాంతకం కావచ్చు.

**హెచ్ఎంపివి కి చికిత్స చేసే యాంటీవైరల్ మందులు లేవు :** అటువంటి పరిస్థితిలో, ఈ వైరస్ పిల్లలలో న్యుమోనియాకు కారణమైతే, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. నిజానికి, మానవ మెటాప్న్యూమోవైరస్కు చికిత్స చేసే యాంటీవైరల్ మందులు లేవు. చాలా మంది వ్యక్తులు కేవలం లక్షణాల ఆధారంగా చికిత్స పొందుతారు. తీవ్రంగా అనారోగ్యంతో ఉంటే, ఆసుపత్రిలో చేరాలి. ఊపిరితిత్తుల సంక్రమణను నివారించడానికి వైద్యులు ఆక్సిజన్ థెరపీ , మందులతో చికిత్స చేస్తారు. ఇక, ఈ వైరస్కు యాంటీబయాటిక్ ఔషధం లేకపోవడంతో కంగారు మొదలయ్యింది.

**8 నెలల బాలుడికి, 3 నేలల బాలికకు హెచ్ఎంపివి వైరస్ పాజిటివ్ :** తాజాగా, బెంగళూరులోని బాప్టిస్ట్ హాస్పిటల్లో ఎనిమిది నెలల బాలుడికి, మూడు నేలల బాలికకు ఈ వైరస్ పాజిటివ్ వచ్చినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే, ఆ శిశువులకు ఇంటర్నేషనల్ ప్రయాణ చరిత్ర లేదని అంటున్నారు. అయితే%ూ% ఇది హెచ్ఎంపివి కేసు అని కర్ణాటక ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారికంగా ధృవీకరించలేదు. ఈ సమయంలో రోగి నుంచి నమూనాలను సేకరించి నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపుతున్నారని అంటున్నారు.

**రెండు కేసుల్లోనూ నిమోనియాలోని బ్రాన్కోప్నిమోనియా చరిత్ర :** దీనిపై స్పందించిన కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి కార్యాలయం.. ఈ వైరస్ చైనా నుంచి ఉద్భవించినదేనా లేదా అనేది నిర్ధారించడానికి ఎన్ఐవి నుంచి నివేదిక వచ్చిన తర్వాత క్లారిటీ వస్తుందని తెలిపింది. ఇక, ఈ రెండు కేసుల్లోనూ నిమోనియాకు సంబంధించిన బ్రాన్కోప్నిమోనియా చరిత్ర ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం, ఇద్దరు చిన్నారులు కోలుకుంటున్నట్లు తెలుస్తోంది. హెల్త్ మినిస్ట్రీ ప్రకటన మేరకు.. చిన్నారుల్లో హెచ్ఎంపివి సాధారణంగానే వస్తుందనీ%ూ% ప్రజలు కంగారుపడాల్సిన అవసరం లేదని తెలిపారు.

**ఏవైన హెచ్చరికలు ఉంటే వెంటనే ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటనలు :** జనవరి 4వ తేదీన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కూడా దీనిపై ప్రకటన విడుదల చేసింది. చైనాలో వైరస్ వ్యాప్తికి సంబంధించి నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ వైరస్పై ఐసిఎమ్ఆర్తో పాటు, ప్రపంచం ఆరోగ్య సంస్థ కూడా ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తుందనీ.. ఏవైన హెచ్చరికలు ఉంటే వెంటనే జారీ చేస్తారని అన్నారు. ఇప్పటికైతే ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిపై ఎలాంటి హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించలేదని అన్నారు. ఇక, గతంలో కరోనా అనుభవంతో ఇప్పుడు భారత్ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందనీ.. అనుకోని పరిణామాలు ఎదురైతే వేగంగా నివారించే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

**ఇప్పుడు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్న భారత్ :** అయితే, ఈ కొత్త వైరస్ వల్ల ఎలాంటి ప్రమాదం లేదని అధికారులు చెబుతున్నప్పటికీ.. జిత్తుల మారి చైనాను చూస్తుంటే అందరికీ అనుమానంగానే ఉంది. అందులోనూ, గతంలో డొనాల్డ్ ట్రంప్ పాలనలోనే చైనా నుండి కరోనా బ్లాస్ట్ అయ్యింది. ఇప్పుడు కూడా.. మరో కొన్ని రోజుల్లో ట్రంప్ రెండో సారి అమెరికా పీఠం అధిరోహిస్తుండగా.. చైనా నుండి కొత్త వైరస్ వస్తుందనే చర్చ మొదలయ్యింది.

**ప్రపంచంలోని మారుమూలల్లో కూడా ప్రాణ భయం :** కొవిడ్-19 మహమ్మారి ఎంత పెద్ద విపత్తు తెచ్చిందో ప్రపంచం ఇంకా మరచిపోలేదు. 2019లో చైనాలోని వూహాన్ ల్యాబ్ నుండి వచ్చిందని చెప్పుకుంటున్న కరోనా.. ఇలాగే మొదలై వ్యాప్తి, తీవ్రతను పెంచుకుంటూ పోయింది. ఎంతలా అంటే.. ప్రపంచంలోని మారుమూలల్లో కూడా ప్రాణ భయాన్ని చూపించింది. ఎడారి, సముద్రం తేడా లేకుండా అంతటికీ వ్యాపించుకుంటూ వెళ్లింది. ఇది అంటు వ్యాధి, గాలి ద్వారా వ్యాపించే వ్యాధి కావడంతో లాక్ డౌన్ అనివార్యమయ్యింది.

**20 ఏళ్ల క్రితమే గుర్తించిన హెచ్ఎంపివి కి ఎందుకు వ్యాక్సిన్ లేదు? :**
దీంతో ప్రపంచం ఆర్థికంగా ఇప్పటికీ కోలుకోలేని నష్టాన్ని అనుభవించింది. అయితే, ఈ కొత్త వైరస్ కూడా అలాంటి మరో లాక్ డౌన్కి కారణమవుతుందా అనే భయమే అందర్నీ ఆందోళనకు గురిచేస్తోంది. అలాంటి పరిస్థితి రాబోతోందా? అంటే కాదని, స్పష్టంగా చెప్పలేని పరిస్థితి. ఇక్కడ మరో అర్థంకాని విషయం ఏంటంటే.. ఐదేళ్ల క్రితం వచ్చిన కరోనాకు వ్యాక్సిన్ కనుగొన్న ప్రపంచం.. దాదాపు కరోనా లాంటి ఈ %ఎవీూం% వైరస్, 20 ఏళ్ల క్రితమే గుర్తించినప్పటికీ ఎందుకు వ్యాక్సిన్ కనిపెట్టలేదు? దీని వెనుక చైనా దీర్ఘ కాల కుటిల వ్యూహం ఏదైనా ఉందా..?

**హెచ్ఎంపివి ని మొదటిసారి డచ్ వారిచే గుర్తింపు :** 2001లో తెలియని ఓ వ్యాధికారకాల వల్ల శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ఉన్న పిల్లల్లో నాసోఫారింజియల్ ఆస్పిరేట్ శాంపిల్స్లో డచ్ వారు దీన్ని మొదటిసారిగా గుర్తించారు. సెరోలాజికల్ అధ్యయనాల ప్రకారం ఇది 60 సంవత్సరాలు ఉనికిలో ఉన్నట్లు తేలింది. అప్పటి నుండీ చిన్నారుల్నే ఎక్కువ ప్రభావితం చేస్తున్న ఈ వ్యాధిని పూర్తిగా అరికట్టే చర్యలు ఎందుకు చేపట్టలేదు? ప్రస్తుతం, చైనాలో ఈ ఫ్లూ వ్యాప్తిని ఆసియా అంతటా ఆరోగ్య నిపుణులు నిశితంగా గమనిస్తున్నారు. చైనా ఈ వైరస్ వ్యాప్తి నివారణకు కఠినమైన చర్యలను అమలు చేస్తుంది.

**ప్రస్తుత సీజన్లో జపాన్లో కేసుల సంఖ్య 7 లక్షల 18వేలు :** హాంకాంగ్లో తక్కువ కేసులు నమోదయ్యాయి. జపాన్ ఆరోగ్య అధికారులు ఈ సమస్యపై వేగంగా స్పందిస్తున్నారు. జపాన్ బ్రాడ్కాస్టింగ్ కార్పొరేషన్ ప్రకారం.. దేశ వ్యాప్తంగా 5 వేల ఆసుపత్రులు, క్లినిక్లలో డిసెంబర్ 15 వరకు వారంలో 94 వేల 259 ఫ్లూ రోగులు చికిత్స కోసం చేరారు. ప్రస్తుత సీజన్లో జపాన్లో కేసుల సంఖ్య 7 లక్షల 18వేలకు చేరుకున్నట్లు తెలుస్తోంది. మరి, దీన్ని నివారించడంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ గానీ, చైనా గానీ, ఇతర ప్రభావిత దేశాలు కానీ ఎందుకు అంత సీరియస్గా చర్యలు చేపట్టలేదు.. అనేది చర్చను రేకెత్తిస్తోంది.

**చైనా నుంచే కరోనా వైరస్ వ్యాప్తి :** ప్రపంచంలో అన్నింటి కంటే అగ్రరాజ్యంగా ఎదగాలని చైనా ఎప్పటినుంచో భావిస్తోంది. అమెరికాను సైతం పక్కన పెట్టాలని అనుకుంటుంది. ఇందులో భాగంగానే అనేక రకాల కుయుక్తులను పన్నుతుందనే అభిప్రాయాలు కూడా ఉన్నాయి. గ్లోబల్ మీడియా కథనాల ప్రకారం చైనా నుంచే కరోనా వైరస్ వ్యాప్తి చెందింది. ఇందులో రకరకాల వేరియంట్లు తర్వాత ప్రపంచం మీద తీవ్రంగా ప్రభావం చూపించాయి. తొలి వేరియంట్ కంటే, రెండవ వేరియంట్ ప్రపంచానికి నరకం చూపించింది.

**చైనాలో దాదాపు మూడు సంవత్సరాలు లాక్ డౌన్ :** లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. దిక్కు లేని చావంటే ఏంటో కరోనా కళ్లకు కట్టింది. అంతిమ సంస్కారాలకు కూడా నోచుకోకుండా బలయ్యారు. నాడు చైనా దాదాపు మూడు సంవత్సరాల పాటు తమ దేశంలో లాక్ డౌన్ విధించింది. తమ దేశంలో ఏం జరుగుతుందో కూడా ప్రపంచానికి తెలియకుండా జాగ్రత్త పడింది. అయితే ఇప్పుడు నాటి రోజుల్నే తీసుకురావాలని చైనా ప్రయత్నిస్తోందా..? అలాంటి లాక్ డైన్ ప్రపంచం మరోసారి ఎదుర్కోవాలా..? ఈ సందేహాలకు స్పష్టమైన సమాధానాలు ఇప్పుడైతే చెప్పలేని పరిస్థితి.

**కోవిడ్తో అగ్రరాజ్యమైన అమెరికా సైతం అతలాకుతలం :** మరో కోణంలో చూస్తే.. నాటి కరోనా విజృంభణ కూడా డొనాల్డ్ ట్రంప్ అమెరికా ప్రెసిడెంట్గా ఉన్నప్పుడే జరిగింది. అప్పుడు కోవిడ్తో వచ్చిన విలయానికి అగ్రరాజ్యమైన అమెరికా సైతం అతలాకుతలం అయ్యింది. కోవిడ్-19ని చైనా చేసిన కుట్రగా పేర్కొన్న ట్రంప్.. దాన్ని చైనా వైరస్ అని వ్యాఖ్యానించారు. 188 దేశాల్లో లెక్కలేనన్ని మరణాలకు చైనా కారణమయ్యిందని అన్నారు. కరోనా ప్రభావం తెలిసినప్పటికీ.. చైనా అంతర్జాతీయ ప్రయాణాలను ఆపలేదనీ.. తర్వాత, స్వదేశంలో కూడా తీవ్రంగా వ్యాధి వ్యాపించేలా చేసిందని ఆరోపించారు. నాడు, ట్రంప్ అన్న చైనా వైరస్ అనే మాటలు జాతి వివక్షకు దారి తీస్తుందంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. అయినప్పటికీ, ట్రంప్ తన మాటకు కట్టుబడినట్లే తర్వాత కూడా వ్యవహరించారు.

**ప్రపంచ వైఖరిని బట్టి, అన్ని దేశాలూ కలిసి గ్లోబల్ గ్రౌండ్ లైఫ్ :** అయితే, చైనా కూడా ట్రంప్ మాటలపై ఘాటుగా స్పందించింది. ఐక్యరాజ్య సమితిలో చైనా ప్రతినిధి నుండీ చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ వరకూ ట్రంప్ వ్యాఖ్యలపై నిప్పులు చెరిగారు. ఆ సందర్భంలో.. ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన చైనా ప్రెసిడెంట్ జిన్పింగ్.. కరోనా లాంటి మహమ్మారిని అన్ని దేశాలు కలిసి ఎదుర్కోవాలనీ.. ప్రస్తుతమున్న ప్రపంచ వైఖరిని బట్టి, అన్ని దేశాలూ కలిసి గ్లోబల్ గ్రౌండ్గానే జీవిస్తున్నాయనీ.. ఇలాంటి వాతావరణంలో మహమ్మారులను వెంటనే అరికట్టడం సాధ్యం కాదని అన్నారు. అన్ని దేశాలూ కలిస్తేనే మహమ్మారిని అడ్డుకోగలమని అన్నారు.

**కరోనా విజృంభణతో దేశాలన్నింటికీ కోలుకోలేని దెబ్బ :** ఏది ఏమైనప్పటికీ, ప్రపంచంలో ఆధిపత్యం చెలాయించడానికి అమెరికా, చైనాల పోటీ ఇప్పటిది కాదు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత తన శక్తిని అమెరికా ఏ మాత్రం తగ్గనియ్యలేదు. మరోవైపు, చైనా ఆర్థికంగా పీక్స్కు వెళ్లిన తర్వాత, దాన్ని కంట్రోల్ చేయడానికి అమెరికా తీవ్రంగా ప్రయత్నించింది. ట్రంప్ పాలనలో అయితే ఆ చర్యలు మరింత అధికమయ్యాయి. ఎప్పుడు లేనన్ని ఆంక్షలతో చైనా మార్కెట్ని అమెరికా అధమానికి తొక్కే ప్రయత్నాలు చేసింది. చైనా వ్యాపారాలపై ట్రంప్ కక్షగట్టినట్లు వ్యవహరించారు. అయితే, కరోనా విజృంభణతో దాదాపు దేశాలన్నింటికీ కోలుకోలేని దెబ్బ తగిలింది.

**ఈ పరిస్థితికి చైనాపై నింద వేయడం సమంజసమనే భావన :** అప్పటికే ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్న ప్రపంచం భారీ సంక్షోభంలోకి నెట్టబడింది. ఈ పరిస్థితికి చైనాపై నింద వేయడం సమంజసంగానే భావించాయి అన్ని దేశాలు. ఇప్పుడు కూడా అదే పరిస్థితి వస్తుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ట్రంప్ రెండో సారి అమెరికా ప్రెసిడెంట్ పగ్గాలు తీసుకోబోతున్న తరుణంలో.. చైనా ఈ కొత్త వైరస్ను కావాలనే పెద్దగా పట్టించుకోవట్లేదా అనే సందేహాలు వస్తున్నాయి. కరోనా అంశంలో చేసినట్లే%ూ% ఈ వైరస్ కూడా పెద్ద ప్రమాదకారి కాదన్నట్లు వ్యవహరిస్తోందా అనే భావన వస్తుంది..?

**వైరస్పై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎందుకు కినుకు వహించింది?:** ట్రంప్, చైనా మధ్య జరిగిన కరోనా రచ్చతో.. ప్రపంచ ఆరోగ్య సంస్థపై కూడా ఆరోపణలు వచ్చాయి. స్వయంగా ట్రంప్ ప్రపంచ ఆరోగ్య సంస్థ ను నిందించారు. చైనా నుండి వచ్చిన వైరస్పై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎందుకు కినుకు వహించిందని విమర్శించారు. ఈ దెబ్బతో అమెరికా నుండి ప్రపంచ ఆరోగ్య సంస్థ కు నిధులు కూడా ఆపేస్తామనే స్థాయికి పంచాయితీ జరిగింది. అసలు, ప్రపంచ ఆరోగ్య సంస్థ నుండి అమెరికా వైదులుగుతుందని కూడా ట్రంప్ ప్రకటించే పరిస్థితికి వచ్చింది. ఈ నేపథ్యంలో.. ఇప్పుడు, హెచ్ఎంపివి వైరస్ గొడవ ఎంత వరకూ దారి తీస్తుందో అర్థం కావట్లేదు. ఒక వైపు, భారత్లో కూడా కేసుల నంబర్లు పెరుగుతున్నాయి.

**లాక్ డౌన్ రాదని చెప్పకుండా ఉండలేని పరిస్థితి :** ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి కనిపించడానికి ఎంతో టైమ్ పట్టదనే సూచనలు ఉన్నాయి. ఇదే జరిగితే.. మళ్లీ లాక్ డౌన్ రాదని చెప్పకుండా ఉండలేము. అసలే, తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలకు అందరూ సిద్ధమవుతున్నారు. ప్రయాణాలు ఊపందుకున్నాయి. బహిరంగ ప్రదేశాలన్నీ రద్దీగా మారుతున్నాయి. పండుగ సీజన్లో ఎయిర్ పోర్ట్ నుండి బస్టాండ్, రైల్వే స్టేషన్, షాపింగ్ మాల్స్ కిక్కిరిసిపోతుంది. సంక్రాంతి హడావిడి అంతా బహిరంగంగా సమూహాలలోనే కనిపిస్తుంది. ఈ పరిస్థితుల్లో భారత్లో కూడా పెరుగుతున్న కొత్త వైరస్ కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి.



# వైభవంగా యానాం

# ప్రజా ఉత్సవాలు

## యానాం జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాట్లు

## ఘనంగా ప్రారంభించిన పుదుచ్చేరి సీఎం ఎన్.రంగస్వామి

## అందరినీ కట్టి పడేస్తున్న పుష్ప ప్రదర్శనలు

**ఆ ప్రాంతం ఉమ్మడి రాష్ట్రాలకు సంయుక్త కేంద్రం. అయితే అక్కడ జరిగే కార్యక్రమం తెలుగు రాష్ట్రాలన్నీ కాదు ఆ రాష్ట్రంలో కూడా ఎక్కడ జరిగిన విధంగా నిర్వహిస్తుంటారు. ప్రత్యేకంగా ప్రతి ఏటా నిర్వహించు ఒక పువ్వులు ప్రదర్శనలో దేశంలో ఉన్న అనేక పువ్వులు ఆప్రాంతానికి తీసుకొచ్చి ఆ ప్రదర్శనలో ఉంచుతారు. నిజానికి ఆ పువ్వులు చూసేందుకే పెద్ద ఎత్తున ప్రజలు ఆ ప్రాంతానికి చేరుకుంటారు గిలిపెట్టే చల్లని సాయంత్ర వేళ వీనులకు విందు చేసే సంగీతపు హెూరు.. నృత్యాల జోరు.. క్లుప్తంగా చెప్పాలంటే.. సాగరుడితో సంగమించే వేళ.. ఉత్సాహంతో ఎగసిపడే గౌతమీ గోదావరి సహితం చిన్నబోయేలా. ఈ మేరకు ఏర్పాటు చేసిన పుష్ప ప్రదర్శనలు కనువిందు చేస్తున్నాయి. యానాం ప్రజా ఉత్సవ ప్రాంగణం జనసంద్రాన్ని తలపించింది.. అంత ఘనంగా ఆ ప్రాంతంలో భారీగా కార్యక్రమాలు ఎందుకు నిర్వహిస్తున్నారు. మనసులు దోచుకున్న పుష్పాలు ప్రత్యేకత ఏంటి ఒకసారి చూద్దాం.**



యానాం జీఎంసీ బాలయోగి స్టేడియంలో 21వ ప్రజా ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. స్పీకర్ ఆర్. సెల్వం, డిప్యూటీ స్పీకర్, మంత్రుల బృందం హాజరయ్యారు. ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. 15 నెలల్లో యానాంకి సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని కోరారు.





పాండిచ్చేరి గవర్నమెంట్ లో ఉన్నప్పటికీ తూర్పు గోదావరి ముఖ్యంగా కాకినాడ సమీపంలో ఉన్న యానం ప్రాంతం అంటే ప్రకృతి సోయగానికి మారుపేరు అని చెప్పుకోవచ్చు. నిజానికి డెవలప్మెంట్ లోనే కాదు అన్ని విషయాల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో యానం ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుందని చెప్పుకోవచ్చు. రేట్లు విషయంలో కూడా ఆంధ్రకు యానం కు చాలా తేడా కనిపిస్తుంది. అటువంటి ప్రాంతంలో ప్రతి ఏటా ఒక చక్కని కార్యక్రమం నిర్వహిస్తారు. 2024 యానం ప్రజా ఉత్సవాల పేరిట దాదాపు మూడు రోజులు ప్రత్యేక కార్యక్రమాలు ఈ ప్రాంతంలో నిర్వహిస్తారు. ప్రధానంగా పువ్వుల ప్రదర్శన అనేది ప్రత్యేక అట్రాక్షన్ గా ఈ ప్రాంతంలో నిలుస్తుంది. దేశంలో ఎక్కడా లేని అనేక రకాల పుష్పాలు ఈ ప్రదర్శన ఉంచుతారు. నిజానికి ఆ పుష్పాలు చూడటానికి తెలుగు రాష్ట్రాల నుంచి కాదు ఇతర రాష్ట్రాల నుంచి యానం ప్రాంతానికి చేరుకుంటారు. ప్రకృతి సోయగంగా ఆకట్టుకుంటున్న ప్రదర్శన చూడాలంటే నిజంగా పెట్టి పుట్టాలంటారు యానం వాసులు. ఏడాదికి ఒకసారి యానంలో జరిగే.. పుష్ప ఫలా ప్రదర్శన చూడాలంటే పెట్టిపుట్టాలి అనే విధంగా ప్రతి సంవత్సరం.. పాండిచ్చేరి గవర్నమెంట్ అత్యంత ఘనంగా ఈవెంట్ నిర్వహిస్తుంది. నూతన సంవత్సర రోజుల్లో సంక్రాంతికి ముందు ప్రతి ఏడాది ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. దీనిలో భాగంగా ఈఏడాది నిర్వహించిన ఈ ప్రదర్శనలో కనిపించిన అనేక రకాల పుష్పాలు అనేక రకాల పండ్లు గతంలో ఎన్నడూ లేని విధంగా ఆకట్టుకున్నాయని చెప్పవచ్చు.

### ప్రత్యేక ఆకర్షణగా పుష్ప ఎడ్లబండి

ఈ సంవత్సరం పుష్ప–2 చిత్రంలో హీరో అల్లు అర్జున్ ఉపయోగించిన ఎడ్లబండి, ఎర్రచందనం ప్రత్యేక అర్షణగా ఈ ప్రదర్శనలో నిలవనున్నా యి



### ఏపీలో ఉన్నట్టే...

యానం పేరుకు కాకినాడ జిల్లాలో ఉన్నట్టు కనిపిస్తుంది. గాని పూర్తిగా పాండిచ్చేరి గవర్నమెంట్ లో ఈ పట్టణం ఉంటుంది అని చెప్పుకోవచ్చు. అభివృద్ధిలో గాని పర్యాటకంగా గాని ఆధ్యాత్మికంగా గాని యానం ఉమ్మడి జిల్లాలోనే కాదు రాష్ట్రంలో ఒక ప్రత్యేక గుర్తింపు పొందిన పట్టణంగా చెప్పుకోవచ్చు. ఇక్కడ విషయం ఏంటంటే యానంలో సగభాగం కాకినాడ రూరల్ ప్రాంతం అయితే సగభాగం పూర్తిగా పాండిచ్చేరి లో ఉంటుంది.



### పూల ప్రేమికులకు ఆహ్లాదం

కేంద్ర పాలిత ప్రాంతమైన యానాంలో పూల ప్రేమి కులను ఆహ్లాద పరిచేందుకు యానాం వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో 23వ ఫలపుష్ప ప్రద ర్శన అరంగరంగ వైభవంగా ఆరంభమైంది. యానంలోని జీఎంసీ బాలయోగి క్రీడామైదానంలో గత 22 ఏళ్లుగా ఈ ఉత్సవాలు వరకూ ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఒక సాయం సంధ్యా సమయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తారు. ప్రజాప్రతినిధులతో పాటు స్థానికుల సైతం ఈ కార్యక్రమంలో వేలాదిగా తరలివస్తారు. కళ్ళు మిర్మిట్లు కమ్మేవిద్యుత్ కాంతులు ప్రత్యేకంగా ఆకట్టుకునే సంస్కృతి సాంప్రదాయాల ఆటపాటలు ఇలా ఒక్కటేంటి దాదాపు అనేక రకాల కార్యక్రమాలు ఈ ప్రాంతంలో నిర్వహిస్తారు. ఈ పువ్వులు ప్రదర్శన తిలకిస్తూనే ఆ చక్కని కార్యక్రమంలో పాలుపంచుకుని కుటుంబాల సమేతంగా ఎంతో ఉత్సాహంగా గడుపుతార ఇది ఏమైనా ఏడాదికి ఒకసారి నిర్వహించే ఈ పువ్వులు ప్రదర్శన గాని ఈ ప్రత్యేక కార్యక్రమాలు గాని ఒక సారి చూస్తే చాలు ఏడాదంతా ఎంతో సరదాగా ఉండొచ్చు అనే స్థాయిలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. మరి ఈ ఏడాది కూడా అత్యంత ఘనంగా ఈ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఆనందం మధ్య మనోహరంగా యానం ప్రాంతంలో జరిగింది.



### మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో

యానాం 21వ ప్రజా ఉత్సవాలు 23వ ఫల పుష్ప ప్రదర్శన కార్యక్రమం రెండు రోజులు ఇక్కడ గవర్నమెంట్ అత్యంత ఘనంగా నిర్వహిస్తుంది. నిజానికి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఈ కార్యక్రమం యానంలో జరుగుతుంది.. అనడంలో ఏ మాత్రం సందేహం లేదు... మనసు దోచే పుష్పాలు ఒకటి రెండు కాదు వందలాది రకాల పుష్పాలు ఈ ప్రదర్శనలో వీక్షకులను ఆకట్టుకుంటూ ఉంటాయి. అదేవిధంగా అనేక రకాల పండ్లు ఈ ప్రదర్శనలో ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తారు. ముఖ్యంగా పూలతోనే ఐ లవ్ యానం వజ్రోత్సవాలు అనే పేర్లు సైతం అందంగా అలంకరిస్తూ ఉంటారు. ముఖ్యంగా రాత్రి సమయంలో కళ్ళు మిరిమెట్లు కమ్మే విద్యుత్తు కాంతుల నడుమ ఈ పువ్వులు మరియు పండ్లు ప్రదర్శన చూసామా మనసుకు తెలియని మధురానుభూతి కలుగుతుంది అంటున్నారు యానం నగరవాసులు. పుదుచ్చేరి ప్రభుత్వ డిల్లీ ప్రత్యేక ప్రతినిది మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అధ్యక్షతన జరగుతున్న ఈ ప్రదర్శనకు పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగసామి, స్పీకర్ సేల్వం, మత్స్యశాఖ మంత్రి లక్ష్మీనారాయణ, వ్యవసాయశాఖమంత్రి జైకుమార్, వివిద శాఖాధికారులు హాజరయ్యారు.





### ఆనందం కోసం యానం రావాలి

ఏదేమైనా యానంలో జనవరి ఏడవ తేదీ రాత్రి ప్రారంభమైన ఈ ప్రదర్శన 9 వ తేదీ రాత్రితో ముగియనుంది. పండుగలో నిజమైన ఆనందం చూడాలి అంటే యానం రావాలి అనే విధంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు గౌరవ అతిథులు తెలిపారు.

### వివిధ రకాల జాతుల పుష్పాలతో...

ముఖ్యంగా ఈ ఫల పుష్పప్రదర్శన యానాం, పరిసరప్రాంత ప్రజలకు మంచి ఆహ్లాదకర వాతావరణాన్ని చేకూరుస్తుంది. వీటిలో తూర్పు గోదావరి జిల్లాలోని కడియం, రాజ మండ్రి, బెంగుళూరు, తదితర ప్రాంతాల నుండే కాకుండా యానాం వ్యవసాయశాఖ, మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పెంచుతున్న వివిధ రకాల జాతుల ఫలపుష్పాలను ప్రదర్శనకు ఉంచుతారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు స్థానిక వ్యవసాయ శాఖ డీడీ శివసుబ్రహ్మణ్యన్ పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే వివిధ నర్సరీల నుంచి అనేక రకాల పూల మొక్కలు యానాం చేరుకున్నాయి. సోమ వారం సాయంత్రం 5 గంటలకు ఈ కార్య క్రమం ప్రారంభమై 3 రోజుల పాటు జరిగే ప్రదర్శనలో ప్రజలనందరిని ఆకర్షించే విధంగా వివిధ రకాల స్టాల్ను ఏర్పాటు చేసారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్పీ రాజశేఖరన్ ఆధ్వర్యంలో సీఐ షణ్మగం గట్టి బందోబస్తు సిద్ధం చేశారు.


### అన్నిప్రాంతాలు నాకు సమానమే

ఈసందర్భంగా సీఎం రంగసామి మాట్లాడారు. సామా న్య ప్రజలకు ఏదోఒకటి చేయాలన్నదే నా తపన అన్నారు. నేను యానానికి ఏమీ చేసానన్నది యానాంలో అభివృద్ధి పనుల శిలఫలకాలను చూస్తే అర్ధమవుతుందన్నారు. పుదుచ్చేరి, కారైకాల్, మహే, యానాంలోని అన్నిప్రాంతాలు నాకు సమానమేనన్నారు. ఢిల్లీ ప్రతినిధి మల్లా డి కృష్ణారావు తీసుకువచ్చిన ఎంత కఠినమైన సమస్యలైనా నెరవేర్చి తీరు–స్తున్నాన్నారు. యా నాం వేంకటేశ్వరస్వామి ఆలయ త్రీడీ నమూనా వీడియో చూసిన వెంటనే చాలా ఆనందం కలిగిందన్నారు. యానాం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, యానానికి మరింత అభివృద్ధికి తగిన సహకారం అందిస్తానన్నారు.

### పుష్కరాలకు ఏర్పాట్లు

దిల్లీలో పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ.. 850 కిలోమీటర్ల దూరం కారులో ప్రయాణించి వచ్చిన సీఎం రంగస్వామికి కృత్ణతలు తెలిపారు. మహిళలకు సున్నా వడ్డీ పథకం అమలు చేయాలని కోరారు. జనవరి 6: వచ్చే పుష్కరాలకు పుదుచ్చేరి ప్రభుత్వం నుంచి రూ.10కోట్లు కేటాయించాలని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు కోరారు. యానాం ప్రజా ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడారు. ముఖ్యంగా యానానికి నాలుగేళ్లుగా సీఎం రంగసామి ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, ఇంకా పెండింగ్లో ఉన్న పనులను త్వరలోనే పరిష్కరించాలని కోరారు. 2012లో పుష్కరాలు యానాంలో ఎంతో ఘనంగా నిర్వహించామన్నారు. యానాంలో వెంకన్న ఆలయం నిర్మాణానికి టీటీడీ రూ.3కోట్లు కేటాయించిందని, మిగిలిన పనులు దాతల సహకారంతో రూ.4కోట్లతో చేప డతామన్నారు. రెండోవిడతలో రూ.8కోట్లు ఖర్చు అవుతుందని, ప్రభుత్వం రూ.3కోట్లు ఇస్తే, మిగిలిన రూ.5కోట్లు దాతల నుంచి సేకరి స్తామ న్నారు

# గిల్‌కు అంత సీన్ లేదు : కృష్ణమాచారి శ్రీకాంత్



ఇటీవల ముగిసిన బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో టీమ్ఇండియా 1-3తో ఓటమి పాలైంది. దీంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్ రేసు నుంచి భారత్ నిష్క్రమించింది. భారత బ్యాటర్లలో యశస్వి జైస్వాల్ (10 ఇన్నింగ్స్లో 391), నితీశ్కుమార్ రెడ్డి (9 ఇన్నింగ్స్లో 298) మాత్రమే రాణించారు. మిగతా ఆటగాళ్లు తీవ్రంగా నిరాశపర్చారు. భవిష్యత్లో స్టార్ ఆటగాడు అవుతాడని భావిస్తున్న శుభ్మన్ గిల్ (5 ఇన్నింగ్స్లో 93) కూడా నిలకడ ప్రదర్శించలేకపోయాడు. ఈనేపథ్యంలో గిల్పై భారత మాజీ క్రికెటర్, 1983 ప్రపంచకప్ గెలిచిన టీమ్ఇండియా జట్టులో సభ్యుడు కృష్ణమాచారి శ్రీకాంత్ విమర్శలు గుప్పించాడు. అతను ఓవర్రేటెడ్ ప్లేయర్ అని వ్యాఖ్యానించాడు. జాతీయ జట్టుకు ఆడే అర్హత ఉన్న ఇతర ఆటగాళ్లను సెలక్టర్లు విస్మరిస్తున్నారని పేర్కొన్నాడు.
'శుభ్మన్ గిల్ ఓవర్ రేటెడ్ క్రికెటర్ అని నేను ప్రతిసారీ చెబుతూనే ఉన్నాను. కానీ, ఎవరూ నా మాట వినలేదు. గిల్కు ఇన్ని అవకాశాలు లభిస్తున్నప్పుడు సూర్యకుమార్ యాదవ్ వంటి ఆటగాళ్లకు కూడా టెస్టుల్లో ఎక్కువ ఛాన్సు ఇవ్వకపోవడం కొందరిని ఆశ్చర్యానికి గురిచేయొచ్చు. సూర్యకుమార్ టెస్టుల్లో శుభారంభం లేదు. కానీ, అతను టెక్నిక్, బాగా ఆడే సత్తా ఉన్న ప్లేయర్. కానీ.. మేనేజ్మెంట్, సెలెక్టర్లు సూర్యపై వైట్బాల్ స్పెషలిస్టు అనే ముద్ర వేశారు. మీరు ప్రతిభ ఉన్న యువ ఆటగాళ్లపై దృష్టిసారించాలి. ఉదాహరణకు రుతురాజ్ గైక్వాడ్ ఫస్ట్ క్లాస్ క్రికెట్లో అద్భుతంగా రాణించాడు. కానీ వాళ్లు అతడిని ఎంపిక చేయలేదు. సాయి సుదర్శన్ లాంటి వారు ఇండియా 'ఎ' టూర్లలో మెరుస్తున్నారు. ఇలాంటి యువ ప్లేయర్లను మీరు ప్రోత్సహించాలి. ప్రతిభావంతులకు బదులుగా శుభ్మన్ గిల్కే అవకాశాలిస్తున్నారు' అని కృష్ణమాచారి శ్రీకాంత్ పేర్కొన్నాడు.

# ఆస్ట్రేలియాను ఓడిస్తాం

## కమ్మిన్స్ సేనకు సఫారీ పేసర్ రబడా హెచ్చరికలు




దక్షిణాఫ్రికా గత ఏడాదిలో తమ ప్రదర్శనతో అందరినీ ఆశ్చర్యపరిచింది. స్వదేశంలోపాటు విదేశీ సిరీస్లను గెలుచుకుంది. రెండు మ్యాచ్ల సిరీస్లో దక్షిణాఫ్రికా ఫైనల్కు చేరాలంటే తొలి టెస్టులో పాకిస్థాన్ను ఓడించాలి. కానీ, ఏకంగా వైట్-వాష్ చేసి మన పొరుగు దేశపు జట్టు(పాకిస్థాన్)ను స్వదేశానికి పంపింది. అయితే, కంగారూలను ఓడించడం రబాడ అనుకున్నంత సులభం కాదు. %ఔజ% డిఫెండింగ్ ఛాంపియన్.. ఆసీస్. ఇంగ్లండ్ పిచ్లపై వారికున్నంత అవగాహన మరే పర్యాటక జట్టుకు ఉండదు. బ్యాక్-టు-బ్యాక్ టైటిల్స్ గెలిచిన మొదటి జట్టుగా అవతరించే అవకాశాన్ని కంగారూలు అంత ఈజీగా వదిలిపెట్టరు.
రెండు జట్లలోనూ ప్రపంచ స్థాయి పేసర్లు ఉండడంతో డబ్ల్యూటీసీ ఫైనల్ పోరు ఆసక్తికరంగా సాగనుంది. దక్షిణాఫ్రికా బౌలింగ్ విభాగానికి కగిసో రబడా నాయకత్వం వహిస్తుండగా.. ఆసీస్ పేస్ విభాగానికి ఆ జట్టు సారథి పాట్ కమిన్స్ నేతృత్వం వహిస్తున్నాడు.

పదేళ్ల తరువాత బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని గెచుకున్న ఆస్ట్రేలియా.. వరుసగా రెండో సారి డబ్ల్యూటీసీ ఫైనల్ చేరిన విషయం తెలిసిందే. ఈ ఏడాది జూన్లో జరిగే ఫైనల్లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది. ఇంగ్లాండ్లోని ఐకానిక్ లార్డ్స్ వేదికగా ఇరు జట్లు గద కోసం పోరాడనున్నాయి. ఈ క్రమంలో కమ్మిన్స్ సేనకు సఫారీ పేసర్ రబడా హెచ్చరికలు పంపాడు. ఆస్ట్రేలియాను ఎలా ఓడించాలో తమకు బాగా తెలుసని అన్నాడు.
"దక్షిణాఫ్రికా వెసర్స్ ఆస్ట్రేలియా.. ఇరు జట్ల మధ్య ఎప్పుడూ తీవ్రమైన పోటీ ఉంటుంది. మైదానంలో ఇరు జట్ల ప్లేయర్లు ఒకేలా కష్టపడతారు. మ్యాచ్పై పైచేయి సాధించాలన్న కసి ప్రతి సంధర్భంలోనూ కనిపిస్తుంది. వారిపై ఎలా ఒత్తిడి పెంచాలో మాకు తెలుసు.. వారిని ఎలా ఓడించాలో కూడా మాకు తెలుసు.." అని రబాడ అన్నాడు.

**అగ్రస్థానంలో సఫారీ జట్టు**

ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ సైకిల్లో 69.44 శాతం విజయాలతో ప్రొటీస్ జట్టు టేబుల్-టాపర్గా కొనసాగుతుండగా.. 63.730 విజయాలతో ఆస్ట్రేలియా రెండవ స్థానంలో ఉంది. ఇక బోర్డర్- గవాస్కర్ ట్రోఫీని 1-3తేడాతో చేజార్చుకున్న టీమిండియా 50 శాతం విజయాలతో మూడో స్థానంలో కొనసాగుతోంది.

# అహ్మదాబాద్ స్టేడియంను మించి..

## లక్ష మంది కూర్చునే క్రికెట్ స్టేడియం

## కట్టాలని టిఎస్ సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయం




తెలంగాణలో తన మార్కు పాలన చూపేందుకు సీఎం రేవంత్రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఇప్పటికే హైదరాబాద్లో ఫోర్త్ సిటీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మూసీ ప్రక్షాళనకు చర్యలు ప్రారంభించారు. తాజాగా మరో కీలక ప్రాజెక్టుపై నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి.. రాష్ట్రంలో తన మార్కు పాలన చూసేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఫ్యూచర్ సిటీకి శంకుస్థాపన చేశారు. 400 ఎకరాల్లో దీనిని నిర్మించనున్నారు. మరోవైపు మూసీ ప్రక్షాళనకు అడుగు వేశారు. అయితే కొంత ఆటకం కలిగినా.. దానిని పూర్తిచేయాలన్న లక్ష్యంతో ఉన్నారు. ఇక ఇప్పుడు క్రీడలపై దృష్టి పెట్టారు. క్రీడారంగంలో కీలకమైన అడుగు వేయబోతున్నారు. దేశంలోనే అత్యంత ఆధునిక స్థాయిలో లక్ష మంది కూర్చునే సామర్థ్యంతో భారీ స్టేడియం నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టును ఫ్యూచర్ సిటీలో లేదా మరో ప్రాంతంలో 100 ఎకరాల్లో నిర్మించాలని ప్రాథమికంగా నిర్ణయించారు.

**ఆధునిక సదుపాయాలు..ఞ:** కొత్తగా నిర్మించే స్టేడియంలో అత్యాధునిక సాంకేతికతతో క్రికెట్ , ఫుట్బాల్ వంటి క్రీడలు నిర్వహించేందుకు అనువుగా రూపొందిస్తారు. రాష్ట్రంలోని క్రీడాకారులకు ప్రపంచస్థాయి శిక్షణ, మౌలిక సదుపాయాలు అందించడంపై ప్రభుత్వం దృష్టిపెట్టబోతోంది. ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణను క్రీడలకు కేంద్రంగా మార్చాలన్న లక్ష్యంతో సీఎం ఉన్నారు. ఇప్పటికే స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్ యూనివర్సిటీ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో కొత్త స్టేడియం నిర్మిస్తే క్రీడలకు తెలంగాణలో ప్రాధాన్యం దక్కే అవకాశ ఉంది.

**అతి పెద్ద స్టేడియం.. :** ప్రస్తుతం గుజరాత్ లోని నరేంద్ర మోదీ స్టేడియం దేశంలోనే అతి పెద్దది. ఇందులో 1.32 లక్షల మంది కూర్చునే సామర్థ్యం ఉంది. తెలంగాణలో నిర్మించబోయే కొత్త స్టేడియం గుజరాత్ స్థాయికి తగ్గదిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ మైదానం అంతర్జాతీయస్థాయిలో క్రికెట్ టోర్నమెంట్లు, ఐపీఎల్ మ్యాచ్లకు కేంద్రంగా మారుతందని అంచనా వేస్తున్నారు.

**విదేశీ పర్యటన తర్వాత..:** జనవరి 13న సీఎం రేవంత్రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ క్రమంలో 15, 16 తేదీల్లో ఆస్ట్రేలియా లో పర్యటిస్తారు. ఈపర్యటనలో ఆ దేశంలోని క్రీడా మైదానాలు, క్రీడాకారులకు శిక్షణ విధానాలు, ప్లానింగ్ తదితర అంశాలు అధ్యయనం చేస్తారు. 16న సింగపూర్లో పర్యటిస్తారు. అక్కడ మల్టీ యూస్ స్పోర్ట్స్ ఫెసిలిటీస్, ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులు, క్రీడామైదానాల నిర్వహణపై అవగాహన పెంచుకుంటారు. ఒలింపిక్స్ మెడల్స్ సాధించడంలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను పరిశీలిస్తారు. 20 నుంచి 24వ తేదీ వరకు స్విట్జర్లాండ్లోని దావోస్లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం పాల్గొంటారు. ఆ తర్వాత రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులపై చర్చిస్తారు. ఆ తర్వాత స్టేడియం నిర్మాణంపై అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది. దీంతో రాష్ట్రాన్ని క్రీడలకు కేంద్రంగా మార్చే అవకాశం ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## రోహిత్ ముందు 2 గోల్స్

### ఇవి సాధించే వరకు నో రిటైర్మెంట్..




టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కెరీర్ చరమాంకంలో ఉన్నాడు. టీ20 వరల్డ్ కప్-2024తో పొట్టి ఫార్మాట్కు గుడ్బై చెప్పిన ఈ చాంపియన్ ప్లేయర్ వన్డేలు, టెస్టుల్లో మాత్రం కొనసాగుతున్నాడు. అయితే త్వరలో ఈ రెండు ఫార్మాట్లకూ అతడు గుడ్బై చెప్పడం ఖాయమని వినిపిస్తోంది. టెస్టుల్లో దారుణమైన వైఫల్యం, జట్టు వరుస ఓటముల కారణంగా ఇటీవల సిడ్నీ టెస్టో అతడు ఆడలేదు. ఆ ఫార్మాట్లో కొనసాగుతానని హిట్మ్యాన్ చెబుతున్నా నమ్మశక్యంగా అనిపించడం లేదు. చాంపియన్స్ ట్రోఫీ తర్వాత వన్డేల నుంచీ అతడు తప్పుకుంటాడనే పుకార్లు వస్తున్నాయి. అయితే అతడి ముందు 2 గోల్స్ ఉన్నాయని.. అవి సాధించే వరకు రిటైర్ అవ్వడని కూడా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో అసలు హిట్మ్యాన్ లక్ష్యాలు ఏంటి? రిటైర్ అయ్యేలోపు వాటిని చేరుకోవడం సాధ్యమేనా? అనేది ఇప్పుడు చూద్దాం..

**అందుకే రిటైర్ అవ్వలేదు! :** రోహిత్ ముందు 2 భారీ లక్ష్యాలు ఉన్నాయని అతడి చిన్ననాటి కోచ్ దినేష్ లాడ్ తెలిపాడు. ఆ టార్గెట్స్ రీచ్ అయ్యే వరకు హిట్మ్యాన్ రిటైర్ అవ్వడని అన్నాడు. అందులో ఒకటి వరల్డ్ టెస్ట్ చాంపియన్షిప్ నెగ్గడమని.. రెండోటి వన్డే ప్రపంచ కప్ అని రివీల్ చేశాడు. ఈ రెండు మేజర్ టైటిల్స్ నెగ్గా లనేది అతడి టార్గెట్ అన్నాడు దినేష్ లాడ్. రోహి త్ రిటైర్ అవ్వాలని అనుకుంటే టీ20 వరల్డ్ కప్ ముగియగానే అయ్యేవాడని.. ఈ రెండు ట్రోఫీలు గెలవాలని ఫిక్స్ అయ్యాడు కాబట్టే కేవలం పొట్టి ఫార్మాట్కు గుడ్బై చెప్పాడని పేర్కొన్నాడు. ఆస్ట్రేలి యా టూర్లో రోహిత్ వైఫల్యం బాధేసిందన్న కోచ్.. అతడు మళ్లీ పుంజుకుంటాడని ఆశాభావం వ్యక్తం చేశాడు.

**అప్పటిదాకా ఆడతాడా?:** 'వరల్డ్ టెస్ట్ చాంపియన్షిప్, వన్డే ప్రపంచ కప్.. ఈ రెండూ రోహిత్ ముందున్న టార్గెట్స్. అవి రీచ్ అయ్యే వరకు విశ్రమించడు. ఆసీస్ సిరీస్లో అతడి ఫెయిల్యూర్ గురించి అంతా మాట్లాడుతున్నారు. ఆ టూర్లో విఫలమైన సీనియర్లలో రోహిత్ ఒక్కడే ఉన్నాడా? అతడు టెక్నికల్గా తోపు ప్లేయర్. డొమెస్టిక్ క్రికెట్లో అతడు ఆడాల్సిన అవసరం ఉంది. ఫామ్ను మెరుగుపర్చుకోవడానికి అది ఉపయోగపడుతుంది' అని రోహిత్ చిన్ననాటి కోచ్ చెప్పుకొచ్చాడు. ఇక, హిట్మ్యాన్ కోచ్ చెప్పింది నిజమవ్వాలంటే అతడు మరో రెండున్నరేళ్లు టెస్టులు, వన్డేల్లో కొనసాగాలి. డబ్ల్యూటీసీ నెక్స్ట్ సైకిల్ ఫైనల్, వన్డే ప్రపంచ కప్.. రెండూ 2027లోనే జరుగుతాయి. మరి.. అప్పటి వరకు రోహిత్ ఈ రెండు ఫార్మాట్లలో కంటిన్యూ అవుతాడేమో చూడాలి.

# ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు..

## ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ షురూ

## జట్టు ఎంపికపై దృష్టి సారించిన టీమిండియా

## భారత జట్టులోకి శ్రేయస్ అయ్యర్ రీఎంట్రీ ఫిక్స్..!




పాకిస్థాన్ వేదికగా ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు ఛాంపియన్స్ ట్రోఫీ జరగనున్న విషయం తెలిసిందే. ఈ టోర్నీలో భారత్ ఆడే మ్యాచులు దుబాయి వేదికగా జరగనున్నాయి. అయితే ఈ టోర్నీ కోసం అన్ని జట్లూ.. జనవరి 12 లోపు జట్లను ప్రకటించాల్సి ఉంది. అయితే ఫిబ్రవరి 13 వరకు ఆయా జట్లలో మార్పులు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ కూడా భారత జట్టు ఎంపికపై దృష్టి సారించింది.
టెస్టు ఫార్మాట్తో పోలిస్తే వన్డే ఫార్మాట్ భిన్నం. టెస్టు జట్టులోనూ చాలా మంది ప్లేయర్లు.. వన్డే జట్టులో ఉండరు. ఇక ఈ ట్రోఫీకి ముందు భారత్ ఇంగ్లాండ్తో టీ20, వన్డే సిరీస్లు ఆడనుంది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేసిన జట్టునే.. ఈ సిరీస్కు కూడా కొనసాగించే అవకాశం ఉంది. దీంతో జట్టు ఎంపికపై ఆసక్తి నెలకొంది. అయితే ఈ సిరీస్ కోసం బుమ్రాకు విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. గత కొన్ని నెలలుగా భారత జట్టుకు దూరంగా ఉన్న పలువురు ప్లేయర్లు ఛాంపియన్స్ ట్రోఫీ కోసం జట్టులోకి రానున్నారు.
పరిమిత ఓవర్ల క్రికెట్ స్పెషలిస్టులు హార్దిక్ పాండ్యా, అర్షదీప్ సింగ్లు జట్టులోకి రానున్నారు. కొన్ని నెలలుగా జట్టుకు దూరమైన శ్రేయస్ అయ్యర్.. రీఎంట్రీ ఇవ్వనున్నాడు. అతడు దేశవాళీ ట్రోఫీలో సత్తాచాటుతున్నాడు. ఇక ఈ ట్రోఫీ దుబాయ్ వేదికగా జరగనుంది. దీంతో అక్కడి స్పిన్ పిచ్లకు అనుగుణంగా.. జట్టును ఎంపిక చేసే అవకాశం ఉంది. స్పిన్నర్ల కోటాలో రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తిలో పోటీలో ఉన్నారు.
సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్లకు జట్టులో చోటు ఖాయం. అయితే మహమ్మద్ షమీ ఫిట్నెస్ సాధిస్తాడా లేదా అన్నది తేలాల్సి ఉంది. వికెట్ కీపర్గా రిషభ్ పంత్ ఉంటాడు. హార్దిక్ పాండ్యాకు బ్యాకప్గా నితీశ్ రెడ్డి జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. సంజూ శాంసన్, యశస్వి జైశ్వాల్ల ఎంపికపై ఆసక్తినెలకొంది. మరో రెండు మూడు రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీతో పాటు.. ఇంగ్లాండ్తో సిరీస్కు జట్టును ప్రకటించే అవకాశం ఉంది.
9వ ఎడిషన్ ఛాంపియన్స్ ట్రోఫీకి ఫిబ్రవరి 19న కరాచీ వేదికగా జరిగే మ్యాచ్తో తెరలేవనుంది. మార్చి 9న ఫైనల్ జరుగుతుంది. ఫైనల్తో కలిపి 15 మ్యాచ్లు జరుగుతాయి. భారత్ సెమీఫైనల్, ఫైనల్ చేరితే ఆ మ్యాచ్లు దుబాయ్ వేదికగా జరుగుతాయి. లేకపోతే లాహోర్లోనే ఫైనల్ జరుగుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో తలపడే 8 జట్లను రెండు గ్రూప్లుగా విభజించారు. అందులో గ్రూప్-ఏలో పాకిస్థాన్, భారత్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ జట్లు ఉన్నాయి. గ్రూప్-బిలో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, అఫ్ఘానిస్థాన్, ఇంగ్లాండ్లు ఉన్నాయి.

**ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఆడే మ్యాచ్ల షెడ్యూల్..**

ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్తో మ్యాచ్
ఫిబ్రవరి 23న పాకిస్థాన్తో మ్యాచ్
మార్చి 2న న్యూజిలాండ్తో మ్యాచ్

# టీమ్ ఇండియాలో దిద్దుబాటు చర్యలు..

## బీసీసీఐ కీలక అడుగులు..!




బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో ఓటమితో టీమ్ ఇండియా దిద్దుబాటు చర్యలు చేపట్టింది. గత ఎనిమిది టెస్టుల్లో భారత్ ఆరు ఓటములు చవి చూసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జట్టు ప్రక్షాళన సీనియర్లైన రోహిత్, కోహ్లీతోనే మొదలుపెట్టనున్నట్లు ప్రచారం జోరందుకొంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ కొత్త కార్యదర్శి పదవి చేపట్టనున్న దేవజిత్ సైకియా స్పందించినట్లు తెలుస్తోంది. ఆయన నుంచి కొత్త జట్టు ఎంపికపై సెలక్టర్లకు కఠిన సందేశం వెళ్లినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా చీఫ్ సెలక్టర్ అగార్కర్ కొత్త జట్టును ఎంపిక చేసే విషయంలో డోలాయమాన పరిస్థితిని ముగించాలని సూచించినట్లు వార్తలొస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితిపై చర్చించేందుకు బీసీసీఐ ఆదివారం ప్రత్యేకంగా సమావేశం కానుంది. దీనిలో జట్టు భవిష్యత్తుపై కీలక నిర్ణయాలు ఉండొచ్చని బీసీసీఐ మాజీ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బీసీసీఐ బలహీనంగా కనిపిస్తోందని.. ఈ నేపథ్యంలో బలమైన సందేశం పంపాల్సివుందని తెలిపారు.
"చాలా చెడు సందేశం వెళ్లింది. దేశంలో క్రికెట్ను బీసీసీఐ నడపాలి. ఇప్పుడు కొత్త జట్టును ఎంపిక చేయాల్సిన అవసరం ఉంది. సెలక్షన్ కమిటీ బీసీసీఐదే. అందుకే చీఫ్ సెలక్టర్ అగార్కర్ను పిలిచి కఠిన సందేశం పంపించాలని చెప్పాలి" అని సదరు మాజీ అధికారి పేర్కొన్నారు.
ఈ సిరీస్లో రోహిత్, కోహ్లీ ఘోరంగా విఫలమయ్యారు. పెర్త్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్లో శతకాన్ని తీసేస్తే.. మిగిలిన మ్యాచ్లో విరాట్ చేసిన పరుగులు 91. మరోవైపు సిరీస్లోని ఐదు ఇన్నింగ్స్లో కలిపి రోహిత్ 6.2 సగటుతో 31 పరుగులు సాధించాడు. తప్పని పరిస్థితిలో చివరి టెస్ట్ నుంచి వైదొలగాడు. ఇక సెప్టెంబర్ నుంచి ఆడిన మొత్తం మ్యాచ్లు కలిపి హిట్మ్యాన్ 164 రన్స్ మాత్రమే చేశాడు. సిడ్నీ టెస్ట్ జట్టు నుంచి డ్రాప్ అయిన తర్వాత రోహిత్ మాట్లాడుతూ రిటైర్మెంట్ ఆలోచన లేదని చెప్పడంతో.. స్టార్ల విషయంలో బోర్డు బలహీనంగా ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. తాజాగా ఈ నేపథ్యంలో సైకియా కఠిన నిర్ణయాలకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. మరోవైపు ఛాంపియన్స్ ట్రోఫీకి పంపే జట్టుకు సంబంధించి ప్రాథమిక సభ్యుల జాబితాను 12లోపల సమర్పించాల్సి ఉంది.

# రోహిత్, కోహ్లీ గతంలో ఏం సాధించారో ప్రజలు మర్చిపోయారు

## భారత మాజీ ఆల్రౌండర్ యువరాజ్ సింగ్




టీమ్ఇండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కొంతకాలంగా టెస్టుల్లో విఫలమవుతున్నారు. ముఖ్యంగా ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో తీవ్ర నిరాశపర్చారు. అంతకుముందు స్వదేశంలో కివీస్తో జరిగిన టెస్టు సిరీస్లోను ఇదే తీరు. ఫలితంగా రెండు సిరీస్లో భారత్ కు పరాభవం ఎదురైంది. ఈక్రమంలోనే రోహిత్, విరాట్ పై పలువురు మాజీలు, అభిమానుల తీవ్ర విమర్శలు చేస్తున్నారు. జట్టు నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే, భారత మాజీ ఆల్రౌండర్ యువరాజ్ సింగ్ వీరిద్దరికి మద్దతుగా నిలిచాడు. 'నావరకైతే బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్ ఓటమి కంటే న్యూజిలాండ్తో టెస్టు సిరీస్ కోల్పోవడం చాలా బాధాకరం. ఎందుకంటే స్వదేశంలో 0-3తో వైట్వాష్ అయింది. ఇది ఆమోదయోగ్యం కాదు. ఆస్ట్రేలియాలో గత రెండుసార్లు భారత్ గెలిచింది. ఈసారి ఓడింది. గొప్ప ఆటగాళ్లయిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలపై విమర్శలు చేస్తున్నారు. వారి గురించి చాలా చెడుగా మాట్లాడుతున్నారు. వారిద్దరూ గతంలో ఏం సాధించారో ప్రజలు మర్చిపోయారు. ఈ కాలపు గొప్ప క్రికెటర్లలో రోహిత్, కోహ్లీ కూడా ఉంటారు. సరే.. టీమ్ఇండియా ఓడింది. వారిద్దరూ బాగా ఆడలేదు. దీనికి వారు మనకంటే ఎక్కువగా బాధ పడుతున్నారు. కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, బుమ్రాలకు మంచి క్రికెట్ మైండ్ ఉంది. భవిష్యత్తులో భారత క్రికెట్కు ఎలా ముందుకుసాగాలో వారే నిర్ణయించుకోవాలి. బాగా ఆడకపోతే కెప్టెన్ స్వయంగా జట్టు నుంచి బయటకువెళ్లడం గతంలో నేనెప్పుడూ చూడలేదు. తనకంటే జట్టు ప్రయోజనాలే ముఖ్యమని రోహిత్ అనుకున్నాడు. ఇది అతని గొప్పతనం. ఓడినా, గెలిచినా అతను గొప్ప కెప్టెన్. రోహిత్ సారథ్యంలో వన్డే ప్రపంచ కప్ ఫైనల్ వరకు వెళ్లాం. టీ20 ప్రపంచకప్ గెలిచాం. ఇంకా ఎన్నో సాధించాం. ఆటగాళ్లు రాణించనప్పుడు వారి గురించి చెడుగా చెప్పడం సులభం. కానీ వారికి మద్దతుగా నిలవడం చాలా కష్టం. వారి గురించి చెడుగా మాట్లాడటమే మీడియా పని. రోహిత్, విరాట్ నా ఫ్యామిలీ. నా కుటుంబం, సోదరులకు మద్దతుగా నిలవడం నా విధి' అని యువరాజ్ పేర్కొన్నాడు.

suryachitramagazine@gmail.com



# దిల్‌రాజు, శిరీష్‌తో మరిన్ని సినిమాలు చేస్తా -వెంకటేష్




విక్టరీ వెంకటేష్, హిట్ మెషీన్ అనిల్ రావిపూడి, సక్సెస్‌ఫుల్ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్లాక్ బస్టర్స్ కాంబినేషన్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్న 'సంక్రాంతికి వస్తున్నాం' విడుదలైన మూడు పాటలు చార్ట్ బస్టర్స్ గా మారడంతో థియేట్రికల్ ట్రైలర్ కోసం సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్‌ను సూపర్‌స్టార్ మహేష్ బాబు లాంచ్ చేశారు. నిజామాబాద్ కలెక్టర్ గ్రౌండ్ లో భారీగా తరలివచ్చిన అభిమానులు, ప్రేక్షకులు సమక్షంలో ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. ఈ గ్రాండ్ ఈవెంట్‌లో హీరో వెంకటేష్ స్టేజ్ పై డ్యాన్స్ చేయడం అభిమా నులు ఉర్రూతలూగించింది. ఓ ఇన్‌ఫ్లూయన్స్ వున్న వ్యక్తిని కిడ్నాప్ చేయడం చుట్టూ కథ తిరుగుతుంది, దాని గురించి వార్తలు బయ టికి వస్తే ప్రభుత్వమే కూలిపోతుంది. దినిని నుంచి గట్టెక్కించగల ఎక్స్ పర్ట్ ని ప్రభుత్వం ఆశ్రయిస్తుంది. వెంకటేష్ ఎక్స్ పోలీసు, కంప్లీట్ ఫ్యామిలీ మ్యాన్. అతని భార్య భాగ్యం (ఐశ్వర్య రాజేష్ )తో ఆనందకరమైన జీవితాన్ని గడుపుతూ వుంటారు. వెంకటేష్ మాజీ ప్రియురాలు, పోలీసుగా ఉన్న మీనాక్షి చౌదరి కిడ్నాప్ కేసును ఛేదించడంలో సహాయం కోసం అతనిని సంప్రదించ డంతో వారి ప్రశాంత జీవితానికి ఇబ్బంది కలుగుతుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మీ అందరినీ చూస్తుంటే చాలా ఆనందంగా వుంది. నిజామాబాద్ లో ట్రైలర్ లాంచ్ జరగడం చాలా హ్యాపీగా వుంది. మీ లవ్ అండ్ సపోర్ట్‌కి థాంక్ యూ. నాకు ఎన్నో హిట్లు ఇచ్చారు. బొబ్బిలిరాజా, చంటి, గణేష్ , సీతమ్మ వాకిట్లో, ఎఫ్ 2, ఎఫ్ 3 ఇలా ఎన్నో విజయాలు ఇచ్చారు. ఇప్పుడు సంక్రాంతికి వస్తు న్నాంతో వస్తున్నాం. సంక్రాంతి సినిమా ఇంట్లో ప్రతి ఒక్కరూ వచ్చి చూడాలి. తప్పకుండా ఈ సినిమాని మీరు ఎంజాయ్ చేస్తారు. ఫుల్ అఫ్ ఎంటర్ టైన్మెంట్, సాంగ్స్.. ఇలా అనిల్ హెూల్సం ఎంటర్ టైనర్‌ని ఇచ్చారు. మీ అందరికీ నచ్చుతుంది. మీ అభిమానం సంక్రాంతికి చూపిస్తారు. ఈ సినిమాలో పాటు గేమ్ చెంజర్ డాకు మహారాజ్ అన్నీ పెద్ద హిట్లు కావాలని కోరుకుంటున్నాను. దిల్ రాజు బ్యానర్ లో చేసిన నాలుగు సినిమాలు సూపర్ హిట్లు అయ్యాయి. దిల్‌రాజు, శిరీష్‌తో మరిన్ని సినిమాలు చేయాలని వుంది. అనిల్ థాంక్ యూ వెరీ మచ్. ఐశ్వర్య, మీనాక్షి చాలా అద్భుతంగా పెర్ఫారం చేశారు. పెళ్ళాలకి మీ ఫ్లాష్ బ్యాకులు చెప్పొద్దు(నవ్వుతూ). సినిమా చూడండి. మామూలుగా వుండదు. అందరికీ థాంక్ యూ' అన్నారు.



## శివకార్తికేయన్ లాంచ్ చేసిన కింగ్‌స్టన్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్, ట్యాలెంటెడ్ యాక్టర్ జివి ప్రకాష్ కుమార్ కంటెంట్-బేస్డ్ మూవీ 'కింగ్స్టన్'లో హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ని స్టార్ హీరో శివకార్తికేయన్ లాంచ్ చేశారు. ఫస్ట్ లుక్ సినిమాపై క్యురియాసిటీని పెంచింది. జీ స్టూడియోస్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఉమేష్ కె.ఆర్.బన్సాల్ మాట్లాడుతూ.."ప్రేక్షకులకు ప్రత్యేకమైన, ఆకట్టుకునే కథలను అందించడంలో మా నిబద్ధతకు కింగ్స్టన్ నిదర్శనం. జివి ప్రకాష్ కుమార్ అద్భుతమైన ప్రతిభ, విజన్ గల టీంతో, ఈ ఫాంటసీ అడ్వంచర్ సముద్రపు నేపథ్యాలు వీక్షకులను ఆకట్టుకునేలా వుంటుంది" అన్నారు. కొత్త దర్శకుడు కమల్ ప్రకాష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో జివి ప్రకాష్, దివ్య భారతి లీడ్ రోల్స్ పోషించారు, ఇందులో 'మెర్కు తొడార్చి మలై' ఫేమ్ ఆంటోని, చేతన్, కుమారవేల్, %డ% సాబు మోహన్‌లతో పాటు పలువురు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గోకుల్ బెనోయ్ సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ధివేక్ ఈ చిత్రానికి డైలాగ్స్ రాశారు. ఎడిటింగ్ పనులను శాన్ లోకేష్ పర్యవేక్షిస్తుండగా, ఆర్ట్ డైరెక్టర్‌గా ఎస్.ఎస్.మూర్తి పని చేస్తున్నారు. హారర్-అడ్వెంచర్ జానర్‌కి చెందిన ఈ చిత్రానికి దిలీప్ సుబ్బరాయన్ మైండ్ బ్లోయింగ్ యాక్షన్ సీక్వెన్స్‌లకు కొరియోగ్రఫీ చేశారు, దీనిని జీ స్టూడియోస్, పారలల్ యూనివర్స్ పెద్ద కాన్వాస్‌పై నిర్మించాయి. దినేష్ గుణ క్రియేటివ్ ప్రొడ్యూసర్.

## బాలకృష్ణ కెరీర్ లో గుర్తుండిపోయే 'డాకు మహారాజ్'
### నిర్మాత సూర్యదేవర నాగవంశీ

వైవిధ్యభరితమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తూ, వరుస భారీ విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, ఈ సంక్రాంతికి మరో వైవిధ్యభరితమైన చిత్రం 'డాకు మహారాజ్'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రానికి బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.




'డాకు మహారాజ్' చిత్రం సంక్రాంతి కానుకగా 2025, జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. ఇటీవల విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది. విడుదల తేదీ దగ్గర పడటంతో ప్రచార కార్యక్రమాలలో మరింత జోరు పెంచిన చిత్ర బృందం, తాజాగా పాత్రికేయుల సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో నిర్మాత సూర్యదేవర నాగవంశీ, దర్శకుడు బాబీ కొల్లి, కథానాయికలు ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ పాల్గొని పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, "జనవరి 9న అనంతపురంలో భారీ ప్రీ ఈలీజ్ ఈవెంట్ ని ప్లాన్ చేశాం. 'డాకు మహారాజ్' సినిమాని తెలుగునాట కావాల్సినన్ని థియేటర్లలో భారీగా విడుదల చేస్తున్నాం. యూఎస్ లో కూడా భారీ స్థాయిలోనే విడుదల ఉంటుంది. అక్కడ బుకింగ్స్ బాగున్నాయి. తెలుగుతో పాటు తమిళ్ లోనూ జనవరి 12న విడుదలవుతోంది. 'డాకు మహారాజ్'తో ఈ సంక్రాంతికి ఘన విజయం సాధిస్తామనే నమ్మకం ఉంది. సినిమాలో యాక్షన్ సన్నివేశాలు బాగుంటాయి. ఈ సినిమా నేను చూసి నమ్మకంగా చెబుతున్నాను. 'డాకు మహారాజ్' చిత్రం అసలు నిరాశ పరచదు. బాలకృష్ణ కెరీర్ లో గుర్తుండిపోయే సినిమాల్లో ఒకటిగా నిలుస్తుంది" అన్నారు.

## ఇండస్ట్రీలో నాకో స్థానం కల్పించారు

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మించారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందించారు. గత డిసెంబర్ 27న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన "డ్రింకర్ సాయి" సినిమా యునానమస్ గా సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. "డ్రింకర్ సాయి" సినిమా యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ ఆదరణతో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రత్యేక ప్రదర్శనను మీడియా మిత్రుల కోసం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో హీరో ధర్మ మాట్లాడుతూ - "డ్రింకర్ సాయి" సినిమాను ఆదరించడం ద్వారా చిత్ర పరిశ్రమలో యువ హీరోగా నాకో స్థానం కల్పించారు ప్రేక్షకులు. వారికి నేను కృతజ్ఞతలు చెబుతున్నాను. కొత్త వాళ్లకు ఇండస్ట్రీలో ప్రోత్సాహం ఉండదు అనేది తప్పని మీరంతా ప్రూవ్ చేశారు. హీరోగా నన్నెంతో ఎంకరేజ్ చేశారు. ఇలాంటి మంచి మూవీ నాతో చేసిన డైరెక్టర్ కిరణ్ గారికి, నిర్మాతలకు థ్యాంక్స్. మీడియా మిత్రులకు ఫ్యామిలీతో కలిసి చూసేలా "డ్రింకర్ సాయి" షో వేయాలని అనుకున్నాం. అందుకు మీ దగ్గర నుంచి వచ్చిన సపోర్ట్ సంతోషంగా ఉంది. మీరంతా సినిమా చూసి మీ ప్రశంసలు అందించడం హ్యాపీగా ఉంది. మీరు చెప్పినవన్నీ నా మనసులో ఉంచుకుని నా ఫ్యూచర్ ప్రాజెక్ట్స్ ప్లాన్ చేసుకుంటాను. ఇంకా పెద్ద సక్సెస్ ఫుల్ సినిమా కోసం ప్రయత్నిస్తూనే ఉంటాను. అన్నారు.






## స్పై థ్రిల్లర్ లో వామికా గబ్బి

అడివి శేష్ హై-ఆక్టేన్ స్పై థ్రిల్లర్ G2తో అలరించబోతున్నారు. ఇది పాత్‌బ్రేకింగ్ హిట్ గూఢచారికి సీక్వెల్. G2 ఇప్పటి వరకు అడివి శేష్ అత్యంత ప్రతిష్టాత్మకమైన హై-బడ్జెట్ చిత్రం మాత్రమే కాకుండా ఇండియన్ స్పై థ్రిల్లర్ ల్యాండ్‌స్కేప్‌లో మోస్ట్ ఇంపార్టెంట్ ప్రాజెక్టలలో ఒకటి. వినయ్ కుమార్ సిరిగినీడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం స్పై థ్రిల్లర్ ఒక సినిమాటిక్ మాస్టర్ పీస్ అవుతుందని హామీ ఇచ్చింది. ఈ ప్రతిష్టాత్మక పాన్-ఇండియా యాక్షన్ ఫ్రాంచైజీలో ఇమ్రాన్ హష్మీతో పాటు వామికా గబ్బి చేరారు. ఈ పవర్‌హౌస్ తారాగణంతో, G2 ట్రూ పాన్-ఇండియా మూవీ రూపొందుతోంది. వామికా, అడివి శేష్ సరసన లీడ్‌గా నటిస్తోంది. ఆమె పాత్ర స్పై ప్రపంచానికి ఫ్రెష్ డైనమిక్ లేయర్ ని యాడ్ చేస్తోంది. ఇటీవల అడివి శేష్‌తో యూరోపియన్ షూటింగ్ షెడ్యూల్‌ను ముగించిన వామికా ఈ చిత్రం గురించి ఉత్సాహంగా ఉన్నారు. "G2 అద్భుతమైన ప్రయాణంలో భాగం కావడానికి నేను చాలా సంతోషిస్తున్నాను. మొదటి చిత్రం చెప్పుకోదగ్గ బెంచ్‌మార్క్‌ని సెట్ చేసింది, ఈ ప్రపంచంలోకి అడుగు పెట్టడం ఆనందంగా, సవాలుగా ఉంటుంది. ప్రతిభావంతులైన తారాగణం, టీంతో కలిసి పనిచేయడం నాకు స్ఫూర్తినిస్తుంది' అన్నారు.

## "గాలి ఊయలలో"
### జీవా..రాశిఖన్నా

ఫాంటసీ-హారర్-థ్రిల్లర్ విజువల్ మాస్టర్ పీస్ అగాతియా ఫస్ట్ సింగిల్ గాలి ఊయలలో రిలీజ్ చేశారు మేకర్స్. ఇది సంగీత, సినీ ప్రేమికులకు మరపురాని అనుభూతిని కలిగిస్తుంది. మాస్ట్రో యువన్ శంకర్ రాజా స్వరపరిచిన ఈ ట్రాక్ అద్భుతమైన విజువల్స్‌తో పాటు 2025లో బిగ్గెస్ట్ చిత్రాలలో ఒకటిగా నిలుస్తుందని వాగ్దానం చేసే మెలోడీలను బ్లెండ్ చేసింది. గాలి ఊయలల్లో మిస్టరీ, ఎమోషన్స్ ఎసెన్స్‌ని అందిస్తోంది. ఇళయరాజా సిగ్నేచర్ పియానో పీస్‌తో ప్రారంభమైన ఈ పాట, మరుపురాని అనుభూతిని అందిస్తూ, ఒక సోల్ ఫుల్ మెలోడీగా అలరిస్తోంది. యువన్ శంకర్ రాజా, మెలోడీలలో మాస్టర్, శ్రోతలను లోతుగా ఆకట్టుకునే పాటని రూపొందించారు. శ్రీధర్ మాస్టర్ కొరియోగ్రఫీ, దీపక్ కుమార్ పాడి అందించిన ఉత్కంఠభరితమైన సినిమాటోగ్రఫీ ఈ పాటను విజువల్ ట్రీట్‌గా నిలిపాయి.

దర్శకుడు, పాటల రచయిత పా.విజయ్ మాట్లాడుతూ "ఈ పాట కేవలం మెలోడీ కాదు-ఇది ఒక ప్రయాణం. ఇది ఇళయరాజామ బీథోవెన్‌ల ప్రతిభను కలిగి ఉండాలని నేను కోరుకున్నాను. నేను ఈ ఐడియాను యువన్‌కి అందించగా, అతను కేవలం 10 నిమిషాల్లో మ్యాజిక్ సృష్టించాడు. ఇది టైమ్‌లెస్ ట్యూన్‌లు, మోడ్రన్ సెన్సిబిలిటీల సమ్మేళనం' అన్నారు. యువన్ శంకర్ రాజా తన అనుభవం గురించి చెబుతూ.. "పా.విజయ్‌తో కలిసి పనిచేయడం ఎప్పుడూ ప్రత్యేకమే. మేము కలిసి 300 పాటలకు పైగా పని చేసాము. గాలి ఊయలలో మా నాన్నగారి పియానో పీస్, బీథోవెన్ ట్యూన్‌ను చేర్చడం గురించి అతను చెప్పినప్పుడు, నేను థ్రిల్ అయ్యాను. ఇది నా అత్యుత్తమ మెలోడీలలో ఒకటి అని నేను నిజంగా నమ్ముతున్నాను.'అన్నారు..



## గ్రిప్పింగ్ యాక్షన్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'



ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థల్లో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్, కోలీవుడ్ సూపర్ స్టార్ అజిత్ కుమార్ తో వారి అప్ కమింగ్ మల్టీ లింగ్వెల్ వెంచర్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ హైప్రొఫైల్ ప్రాజెక్ట్ ఇప్పటికే పోస్టర్‌లతో అభిమానులతో పాటు సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. మైత్రీ మూవీ మేకర్స్ తమిళ చిత్రసీమలోకి ప్రవేశిస్తున్నందున, ఈ స్టార్-స్టడెడ్ ప్రాజెక్ట్ కోసం అంచనాలు భారీగా ఉన్నాయి, ఇది గ్రిప్పింగ్ యాక్షన్, ఆకట్టుకునే డ్రామా బ్లెం డ్‌గా వుంటుంది. అజిత్‌ని క్రేజీ అవతార్‌లో చూడటానికి అభిమానులు ఎదురుచూస్తున్నారు. మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. ఏప్రిల్ 10, 2025న విడుదలవుతున్న ఈ చిత్రం వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో, అజిత్ సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో అదరగొట్టారు. చేతిలో తుపాకీతో సోఫాలో కూర్చున్న అతను, ఇంటెన్సిటీ, సస్పెన్స్‌తో కూడిన పెర్ఫార్మెన్స్ అందిస్తానని హామీ ఇచ్చారు. మార్క్ ఆంటోని విజయం తర్వాత, స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌లను రూపొందించడంలో నైపుణ్యం కలిగిన దర్శకుడు అధిక్ రవిచంద్రన్, అజిత్ కుమార్‌ను మల్టీ -లేయర్డ్ పాత్రలో చూపించబోతున్నారు.

## '1000 వర్డ్స్' క్లైమాక్స్ చూసి కన్నీళ్లు వచ్చాయి.. రేణూ దేశాయ్

అరవింద్ కృష్ణ, బిగ్ బాస్ ఫేమ్ దివి, మేఘన శ్రీనివాస్, వినయ్ కీలక పాత్రల్లో విల్లర్ట్ ప్రొడక్షన్ హౌస్ బ్యానర్‌లో '1000 వర్డ్స్' అనే సినిమా రూపొందింది. ఈ సినిమాకు రమణ విల్లర్ట్ నిర్మాతగా వ్యవహరిస్తూనే డైరెక్షన్ చేశారు. కే రవి కృష్ణా రెడ్డి కో- ప్రొడ్యూసర్ గా పని చేశారు. ఈ సినిమాకు డా.సంకల్ప్ కథ, డైలాగ్స్, స్క్రీన్ ప్లే అందించగా.. శివ కృష్ణ సంగీతం అందించారు. సినిమాటోగ్రఫర్‌గా శివ రామ్ చరణ్ పని చేశారు. స్పెషల్‌గా ఈ మూవీని ప్రదర్శరించారు. ఈ చిత్రం స్పెషల్ ప్రీమియర్‌కు రేణూ దేశాయ్, ఎస్వీ కృష్ణారెడ్డి, అచ్చి రెడ్డి, మధుర శ్రీధర్, జ్యోతి పూర్వాజ్, సుకు పూర్వాజ్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. స్పెషల్ షోను వీక్షించిన అనంతరం.. రేణూ దేశాయ్ మాట్లాడుతూ.. 'రమణ గారు ఫోటోగ్రాఫర్‌గా నాకు తెలుసు. ఆయన ఓ కథ చెప్పాడు. బాగానే అనిపించింది. కానీ ఎలా తీసి ఉంటారా? అని అనుకున్నాను. ఈ మూవీ చూశాక అద్భుతంగా అనిపించింది. ఇది అందరికీ రీచ్ అవ్వాలి. అందరూ చూడాల్సిన, అందరికీ తెలియాల్సిన సినిమా. ఒక్క ఫోటో మీద ఇంత మంచి కథను రాసుకుని తీశారు. సినిమా చూశాక నాకు కూడా కన్నీళ్లు వచ్చాయి అన్నారు. ప్రొడ్యూసర్ బసవరాజు లహరిధర్ మాట్లాడుతూ - "డ్రింకర్ సాయి" కమర్షియల్‌గా మంచి సక్సెస్ సాధించింది. ఇప్పటిదాకా 5.75 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ వచ్చాయి. ప్రేక్షకులకు మా మూవీ రీచ్ కావడంతో మీడియా మిత్రులు ఎంతో సపోర్ట్ చేశారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044